జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 6 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 103 | పేజీలు : 12 | వెల :3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## విశాఖ కేంద్రంగా
# కొత్త రైల్వేజోన్

- ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది: సీఎం చంద్రబాబు
- విశాఖ రైల్వే జోన్ గెజిట్ విడుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం
- ఏపీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి గెజిట్ విడుదల చేసిన ప్రధాని మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం ధన్యవాదాలు



**అమరావతి**

సాగర తీర నగరమైన విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో దోహదం చేస్తుందని నేతలు సంబరపడుతున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడి తమ బిడ్డల భవిష్యత్ బాగుంటుందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం - మిగతా 3లో



## పాక్‌పై భారత్‌దే సంపూర్ణ ఆధిపత్యం

- యుద్ధంలో ఇండియాదే విజయం'
- ఆపరేషన్ సిందూర్‌పై స్పందించిన యుద్ధ విశ్లేషకుడు టామ్ కూపర్
- పాక్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించదని వెల్లడి
- ఇరాన్, అమెరికా మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించేంత స్థాయి పాక్‌కు లేదని వ్యాఖ్య



## బంగాల్ పరిశీలకుడిగా అమిత్‌షా

- అసోంకు జేపీ నడ్డా
- బీజేపీ అధిష్ఠానం నిర్ణయం
- శాసనసభాపక్ష నేతల ఎన్నికపై బీజేపీ అధిష్ఠానం దృష్టి సారింపు
- అసోం పరిశీలకుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా
- సహపరిశీలకుడిగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ- బీజేపీ ప్రకటన



## తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు

- సత్ఫలితాలనిస్తున్న టీటీడీ వేసవి ప్రణాళికలు
- మూడురోజుల్లో రెండున్నర లక్షల మందికి అవకాశం
- ఫలిస్తున్న టీటీడీ ప్రణాళిక
- ఏఐ ఆధారిత సీసీ కెమెరాల ద్వారా మాడవీధులు, క్యూకాంప్లెక్స్‌లను పర్యవేక్షిస్తున్న అధికారులు



## టీఎంసీ ఓటమిపై సంబరాలా?

- కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ గాంధీ సీరియస్ వార్నింగ్
- బంగాల్, అసోంలో ప్రజాతీర్పును బీజేపీ చోరీ చేసింది
- ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ వేసిన ముందడుగు ఇది
- రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు

## రాజధానిలో ఈ నెలాఖరుకు
# ల్యాండ్‌పూలింగ్ పూర్తి

- రాజధాని సమస్యలపై త్రిసభ్య కమిటీ సమీక్ష
- గ్రామాల్లో పర్యటించాలని, గ్రామసభలు పెట్టాలని ఆదేశం ఎన్ఎస్పీ బాధితుల ఇళ్లు, ఎఫ్ఎస్ఐపై చర్చ
- 2-3 వారాల్లో మరో భేటీ
- 'రాజధాని రైతుల సమస్యలపై సీఆర్డీఏలో త్రిసభ్య కమిటీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమయ్యింది
- ఇకపై అలా జరగకుండా చూసుకుంటాం
- 29 గ్రామాల్లో కమిషనర్ పర్యటించి గ్రామసభలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించాం



**అమరావతి**

రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశమైంది. అనివార్య కారణాలు, అసెంబ్లీ సమావేశాల వల్ల కమిటీ భేటీ కొంత ఆలస్యమైందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఇటీవలే సీఆర్డీఏ కమిషనర్‌గా విజయరామరాజు బాధ్యతలు స్వీకరించినట్లు వెల్లడించారు. సోమవారం జరిగిన సమావేశంలో రాజధాని గ్రామాల సమస్యలపై కీలకంగా చర్చించామని - మిగతా 3లో

## 7న విజయ్ ప్రమాణస్వీకారం?

- టీవీకే గెలుపు తర్వాత తొలిసారి ట్వీట్
- తమిళనాడు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తా
- రాష్ట్ర ప్రయోజనాలే తొలి ప్రాధాన్యం
- మోదీ శుభాకాంక్షలకు ధన్యవాదాలు తెలియజేసిన విజయ్





## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు
# పదింతల ప్రోత్సాహం

- నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధుల సత్కారం
- పది ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులకు సన్మానం
- విందు ఏర్పాటు చేసి సత్కరించిన ప్రజాప్రనిధులు
- ప్రోత్సాహకాలు అందించి అండగా ఉంటామని భరోసా

**అమరావతి**

వివిధ నియోజకవర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సన్మానించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు ఘనంగా సత్కరించి, వారితో కలిసి భోజనం చేశారు. అంతేకాకుండా వారికి ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో మరింత గొప్ప విజయాలను సాధించే దిశగా సాగే వారి ప్రయాణంలో ప్రభుత్వం - మిగతా 3లో

## పేదలకు కూటమి ప్రభుత్వం
# తీపికబురు

- త్వరలోనే లక్ష ఇళ్లు మంజూరు
- నెలాఖరు నాటికి కేంద్రం నుంచి మంజూరయ్యే అవకాశం
- 6-7 లక్షల మంది అర్హులుగా గుర్తింపు
- మిగతా వారికి విడతల వారీగా మంజూరు



**అమరావతి**

సొంత ఇల్లు లేని గ్రామీణ పేదలకు త్వరలోనే కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించనుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి లక్ష ఇళ్లను మంజూరు కానున్నాయి. ఇందుకు సంబంధించిన దస్త్రం ప్రస్తుతం కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉంది. ఈనెలాఖరు నాటికి ఇళ్ల మంజూరు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ ఇళ్ల నిర్మాణ పనులను "ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0" పథకం కింద చేపట్టనున్నారు. జూన్ నెల నుంచి లబ్ధిదారులు ఈ గృహ నిర్మాణ పనులను - మిగతా 3లో



## సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

- మమత సంచలన కామెంట్స్
- మేం ఓడిపోలేదు- మా గెలుపును దొంగలించారు
- అధికారం లేకపోయినా పోరాటం చేస్తాం
- కేంద్రబలగాలు ఈసీతో కుమ్మక్కయ్యాయి
- ఇంత దారుణంగా నిర్వహించిన ఎన్నికలను ఎప్పుడూ చూడలేదు

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పదింతల ప్రోత్సాహం

-మొదటిపేజీ తరువాయి

అండగా ఉంటుందని వారు విద్యార్థులకు భరోసా ఇచ్చారు. కూటమికి చెందిన ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాల్లో 10వ తరగతి ఫలితాల్లో అసాధారణ ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని తన నివాసంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు విద్యార్థుల కోసం ఒక విందును ఏర్పాటు చేశారు. అయ్యన్న కుటుంబ సభ్యులు స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా స్పీకర్ విద్యార్థులకు ఏటికొప్పాక చెక్కతో రూపొందించిన సరస్వతీ అమ్మవారి విగ్రహాలను బహుమతులుగా అందజేశారు.

"అనకాపల్లికి సంబంధించిన 7 నియోజకవర్గాల్లో 570 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు నర్సీపట్నంలోనే 50కి పైగా ఉన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మంచి పర్సంటేజ్? తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయి. చాలా మందికి ఇవాళ్ల చదువుపై ఆసక్తి ఉంది. ఏదో సాధించాలనే తపన కూడా పిల్లల్లో ఉంది. తప్పని సరిగా వాళ్లు అనుకున్నది సాధిస్తారు. ఉన్నత స్థాయిలోకి వెళ్తారు" బి అయ్యన్న పాత్రుడు, స్పీకర్

విద్యార్థులకు రూ. 20,000 విలువ గల బహుమతులు

పల్నాడు జిల్లా వినుకొండలో ప్రభుత్వ విప్ జి.వి. ఆంజనేయులు విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ఆ నియోజకవర్గ పరిధిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ ర్యాంకు సాధించిన ఒక ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి రూ. 20,000 నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన ఒక్కొక్కరికీ రూ.10,000 చొప్పున బహుమతులు అందజేశారు.

**విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసిన కలెక్టరు**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే సురేంద్ర బాబు విద్యార్థులను ఘనంగా సన్మానించి వారికి బ్యాగులను బహుమతులుగా అందజేశారు. విజయవాడలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలి ఛైర్మన్ బాలకోటయ్య సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజయవాడలో '10వ తరగతి టాపర్లతో భోజనం' పేరుతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. 580కి పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఆయన కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన విద్యార్థులను శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు.



**కార్పొరేట్‌కు దీటుగా ఫలితాలు సాధించడం అభినందనీయం : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి**

ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుకున్న బాలబాలికలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించడం అభినందనీయమని బాపట్లజిల్లా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మార్టూరు మండలం ఇసుకదర్శి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి సత్కరించారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చినగంజాం మండలాల్లో ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను జ్ఞాపికలతో సన్మానించారు. ప్రోత్సాహక బహుమతులు అందజేసి, శ్రమించిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులనూ సత్కరించారు.

# పేదలకు కూటమి ప్రభుత్వం తీపికబురు

-మొదటిపేజీ తరువాయి


ప్రారంభించేలా అధికారులు తగిన చర్యలను తీసుకుంటున్నారు. రాష్ట్రానికి అవసరమైన మిగిలిన ఇళ్లను కూడా కేంద్ర ప్రభుత్వం దశల వారీగా మంజూరు చేయనున్నట్లు తెలిసింది.

**గతంలో ఒక్క ఇల్లూ మంజూరు చేయలేదు**

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పేదల కోసం గృహ నిర్మాణాన్ని కేవలం పట్టణ ప్రాంతాలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలోనే చేపట్టింది. ఐదేళ్ల పరిపాలనలో గ్రామీణ ప్రాంతాల్లో పేదల కోసం కనీసం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలనుకున్న వారికి అనుమతులు గానీ, ఆర్థిక సహాయం గానీ అందించలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి భారీగా డిమాండ్ ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారుగా 10 లక్షల మంది ప్రజలు తమ సొంతింటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ధృవీకరణ తనిఖీ నిర్వహించారు. ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత 6 లక్షల నుంచి 7 లక్షల మంది అర్హులు ఉన్నారు అని అధికారులు గుర్తించారు. అయితే ఇప్పుడు ఈ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేయాల్సి ఉంది. వైఎస్సార్సీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం దాదాపు 16 లక్షల ఇళ్లను మంజూరు చేసినప్పటికీ, అవి సకాలంలో పూర్తి కాలేదు. ఫలితంగా గతంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతికి అనుగుణంగానే కొత్త గృహాలను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా నగదు

పీఎంఏవై గ్రామీణ 2.0 పథకం కింద ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల్లో తమ వాటాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నాయి. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా కింద ఉపాధి హామీ పథకం ద్వారా రూ.72,000, మరుగుదొడ్ల నిర్మాణ పథకం కింద రూ.39,000 అందుతున్నాయి. అయితే మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ నిధులు స్పర్శ్ విధానంలో నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. మార్చి 31కి ముందు వరకు కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులను రాష్ట్ర సింగిల్ నోడల్ ఖాతాకు బదిలీ చేస్తుండేది. తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను 21 రోజుల్లోనే గృహ నిర్మాణ సంస్థకు విడుదల చేసేది. అయితే కొత్త విధానం ప్రకారం లబ్ధిదారుల గృహ నిర్మాణానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధుల్ని విడుదల చేసిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం ఆ మేరకు నిధులను విడుదల చేస్తుంది. తర్వాత ఆర్?బీఐ నుంచి నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమవుతుంది.



# కలెక్టర్ వైఖరితో రెవెన్యూ శాఖలో వణుకు

**తిరుపతి :** ఆ జిల్లా కలెక్టర్ అందరికీ ఓకే రాజకీయ నాయకులు సహా అన్ని వర్గాలు ఇబ్బంది లేదంటున్నాయిగానీ ఒక గవర్నమెంట్ డిపార్ట్‌మెంటే వద్దనుకుంటోందట. సాధారణంగా? ఎమ్మెల్యేలకు, కలెక్టర్లకు వివిధ అంశాలకు సంబంధించిన అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. పరిష్కారం ఫైళ్లలో కాదు, ఫీల్డ్‌లో ఉండాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు జిల్లాలో చెప్పుకుంటున్నారు. అదే సమయంలో ఏళ్ళ తరబడి అవినీతి అరచేతి మందాన పేరుకుపోయి, నిర్లక్ష్యం నిలువెత్తునా పేరుకుపోయిన ప్రభుత్వ విభాగాల తుప్పు వదిలించే పని కూడా మొదలుపెట్టారట వెంకటేశ్వర్. ఆయన చర్యలతో ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఎప్పుడూ లేని విధంగా ఒక రకమైన వణుకు మొదలైందని చెప్పుకుంటున్నారు.కలెక్టర్ ఎప్పుడు, ఏ రూపంలో ఏ ఆఫీసుపై రైడ్ చేస్తారో తెలియక రెవెన్యూ అధికారులు వణుకుతున్నట్టు తెలుస్తోంది. అందుకు ఇటీవల పుల్లంపేట మండలంలో జరిగిన ఘటననే ఉదాహరణగా చెబుతున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఒక మాజీ సైనికుడి భూ సమస్య పరిష్కారం విషయంలో జరిగిన జాప్యాన్ని తీవ్రంగా పరిగణించారట కలెక్టర్. ఆ మాజీ సైనికుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో? వెంటనే స్పందించిన కలెక్టర్.. తన ఎదురుగానే బాధితుడితో తహసీల్దారుకు ఫోన్ చేయించారు. అట్నుంచి అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం రావడంతో డైరెక్ట్‌గా కాల్‌లోకి వచ్చిన కలెక్టర్ బాధితుడికి న్యాయం చేయకపోగా కబ్జా చేసినవారికి మద్దతు తెలుపుతావా స్పాట్‌లోనే తహశీల్దార్, కలెక్టర్‌ని సస్పెండ్ చేశారు. ఈ ఘటన జిల్లా రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపింది. అలాగే వాకాడు తహసీల్దార్‌పై వచ్చిన వేధింపుల ఆరోపణల విషయంలోనూ కఠినంగా వ్యవహరించి, తక్షణమే చర్యలు తీసుకున్నారు. ఇలా.. తిరుపతి జిల్లాలో ఇప్పటిదాకా కొద్దిమంది సస్పెండ్ కాగా చాలామంది అధికారులు బదిలీ అయ్యారు.మరోవైపు కేవలం ఆర్డర్లు వేయడమే కాకుండా బైక్‌ల మీద పర్యటిస్తూ, గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతోందో కూడా కలెక్టర్ తెలుసుకోవడం రెవెన్యూ సిబ్బందికి మింగుడు పడటం లేదట. ఇక పొలిటికల్ సర్కిల్స్‌లోనూ వెంకటేశ్వర్ గురించి ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సాధారణంగా ఎమ్మెల్యేలకు, కలెక్టర్లకు మధ్య ఏదో ఒక విషయంలో గ్యాప్ ఉంటుంది. ఇదే జిల్లాలో గతంలో అలాంటివి జరిగాయి కూడా. కానీ? ఇప్పుడు సీన్ రివర్స్‌లో ఉందట. పలువురు ఎమ్మెల్యేలే స్వయంగా ఈమధ్య జరిగిన ఓ సమావేశంలో మాకు ఈ కలెక్టరే కావాలని సీఎంని కోరినట్టు తెలిసింది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం వేగంగా జరుగుతుండటంతో పాటు ఎమ్మెల్యేల పనులు కూడా ఎక్కడా పెండింగ్ ఉండటం లేదని చెప్పుకుంటున్నారు. అయితే రాజకీయ సిఫార్సులకంటే రూల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ ఒకరిద్దరికి లోలోపల అసంతృప్తిగా ఉన్నా? ఓవరాల్‌గా చూసుకున్నప్పుడు ఓకే అనుకుంటూ బయటికి ఏమీ అనలేకపోతున్నారట. ఇక లా అండ్ ఆర్డర్ విషయంలోనూ ఎస్పీ సుబ్బారాయుడుతో కలిసి పని చేస్తున్న వ్యవహారం చర్చనీయాంశం అయింది.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 14 గంటల బస్సు యాత్రలు చేపట్టడం, గంజాయి కట్టడికి చర్యలు, 20కోట్ల విలువైన గంజాయి కాల్చివేత లాంటి వ్యవహారాల్లో కలెక్టర్, ఎస్పీ సమన్వయంతో పని చేస్తున్నారు. ఇక టీటీడీ బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి లాంటి భారీ కార్యక్రమాల్లోనూ ప్రోటోకాల్‌కే పరిమితం కాకుండా అన్నిటిలో జోక్యం చేసుకుంటున్నారు. టీటీడీలోనూ లా అండ్ ఆర్డర్ విషయంలో కలెక్టర్ చొరవ చూపిస్తున్నారు. మొత్తం మీద అందరూ తిరుపతి కలెక్టర్ ఓకే అంటుంటే సొంత రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మాత్రం మాకొద్దు బాబోయ్ ఈ ఆఫీసర్ అంటూ గగ్గోలు పెట్టడం ఆసక్తికరంగా మారింది. సార్.. కాస్త వేగం తగ్గించాలి.. ఆకస్మిక తనిఖీలు ఆపాలంటూ కలెక్టరేట్ గోడల మధ్య గుసగుసలు వినిపిస్తున్నాయటా. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మార్కులు పడ్డా, ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా.. రెవెన్యూ వర్గాల్లో అసహనం ఆయనపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్.



## విశాఖ కేంద్రంగా కొత్త రైల్వేజోన్

-మొదటిపేజీ తరువాయి

నెరవేరిందన్నారు. ఏపీ విజ్ఞప్తిని మన్నించి చరిత్రాత్మక గెజిట్ విడుదలకు సహకరించిన ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు.

**ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి దోహదం**

వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస-ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ఉత్తరాంధ్ర రవాణా రంగ ముఖచిత్రాన్ని మారుస్తుందని అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పాటైన విశాఖ డివిజన్, రాయగడ డివిజన్‌ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ జోన్ దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ డివిజన్‌లో విలీనం**

గుంతకల్లు డివిజన్ నుంచి "రాయచూర్ - వాడి సెక్షన్" సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ అయింది. రాయగడ నుంచి కొన్ని సెక్షన్లను విశాఖ డివిజన్?లో కలుపుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. తాజా ఉత్తర్వులతో రాయగడ డివిజన్‌లో ఇంతకు ముందున్న పలాస-ఇచ్ఛాపురం రైల్వే లైన్, ఇచ్ఛాపురం-దువ్వాడ-విజయనగరం లైన్?ను విశాఖ డివిజన్‌లో చేరాయి. అదే విధంగా నౌపడ -పర్లాకిమిడి, బొబ్బిలి-సాలూరు లైన్?లు సింహాచలం-వడ్లపూడి, విశాఖ-జగ్గయ్యపాలెం రైల్వేలైన్లను విశాఖ డివిజన్?లో విలీనం చేశారు. కోరాపుట్-కిరండోల్ లైన్?ను విశాఖ, రాయగడ డివిజన్లకు సంయుక్తంగా కేటాయించింది. ఈ మార్పులన్నీ జూన్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తాయని నోటిఫికేషన్‌లో రైల్వే బోర్డు స్పష్టం చేసింది.

ఇవే గీటురాళ్లు: ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ రైల్వే జోన్ గ్రోత్ ఇంజిన్‌లా మారుతుందని నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ మెరుగుపడుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం, పలాస సెక్షన్‌ను విశాఖ డివిజన్‌కు బదిలీ చెయ్యడంలో ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు. ఇటీవల అమరావతికి చట్టబద్ధత, నేడు విశాఖ రైల్వే జోన్‌కు గెజిట్? వచ్చిందని టీడీపీ నేత ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వేగవంతమైన పాలనకు ఇవే గీటురాళ్లని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ చేయాలన్న సీఎం ఆలోచనకు తొలి అడుగు పడిందన్నారు. వచ్చే నెల 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తుందన్న ప్రత్తిపాటి ఈ జోన్‌తో పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమమవుతుందన్నారు. కొత్త రైల్వే జోన్ పరిధిలో 74 స్టేషన్ల ఆధునికీకరణ, 1,039 కి.మీ. మేర కొత్త లైన్ ఏర్పాటు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాన పోర్టులు, పారిశ్రామిక హబ్‌లు కలుపుతూ రైల్వే లైన్ వస్తుందని ప్రత్తిపాటి వివరించారు. రైల్వే జోన్ గెజిట్ నోటిఫికేషన్ విడుదలపై ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజధానిలో ఈ నెలాఖరుకు ల్యాండ్‌పూలింగ్ పూర్తి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. ఎన్‌ఎస్పీ ప్రభావిత బాధితుల ఇళ్ల సమస్య, ఎఫ్‌ఎస్ఐ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడామన్నారు. రాజధాని ప్రాంతంలో గ్రామీణ రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. 'రాజధాని రైతుల సమస్యలపై సీఆర్డీఏలో త్రిసభ్య కమిటీ కొన్ని కారణాల వల్ల ఆలస్యమయ్యింది. ఇకపై అలా జరగకుండా చూసుకుంటాం. 29 గ్రామాల్లో కమిషనర్ పర్యటించి గ్రామసభలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించాం. ఆర్ ఫై జోన్ రద్దు చేశాం. ల్యాండ్ పూలింగ్ 40 శాతం పూర్తయింది, ఈ నెలాఖరుకు 60 శాతం పూర్తి చేస్తాం.' క్షేత్రస్థాయి పర్యటనలకు ఆదేశం: కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సమావేశంలో నిర్ణయించామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరో 2-3 వారాల్లో రెగ్యులర్ సమావేశాలు నిర్వహిస్తామని, అంశాల వారీగా సమీక్ష చేసి పరిష్కారాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించామని వివరించారు. గ్రామ కంఠాల సమస్యలు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోయే నిర్వాసితుల ఇబ్బందులపై చర్చించామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆదేశాలు ఇచ్చామని, 29 గ్రామాల్లో కమిషనర్ స్వయంగా పర్యటించాలని సూచించామని తెలిపారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని కూడా ఆదేశించినట్లు చెప్పారు. ఆర్ ఫై జోన్ రద్దు- ల్యాండ్ పూలింగ్ వేగవంతం: ఆర్ ఫై జోన్‌ను వెనక్కి తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం మూడు గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ 40 శాతం పూర్తయిందని, కౌలు పెంపుతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ నెల చివరి నాటికి ల్యాండ్ పూలింగ్ 60 శాతం వరకు పూర్తవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు



వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. సాధారణంగా రద్దీ పెరిగితే దర్శనానికి రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అదేవిధంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా, రద్దీ సమయాల్లోనూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ యంత్రాంగం అమలు చేస్తున్న ప్రణాళికలు సత్ఫలితాలనిస్తున్నాయి. వైకుంఠం కంపార్ట్‌మెంట్లలో గంటల తరబడి పడిగాపులు కాసే అవస్థలు తప్పించి, 8 గంటల్లోనే స్వామివారి దర్శనం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే నేరుగా అనుమతి ఇస్తున్నారు. దీంతో రోజుకు సుమారు 2 గంటల సమయం ఆదా అవుతోంది. ఈ సమయాన్ని సర్వదర్శనం భక్తులకు కేటాయిస్తున్నారు. దీంతో క్యూలైన్లు కూడా వేగంగా కదులుతున్నాయి. సాధారణ రోజుల్లో 70,000 మందికి దర్శనం కల్పించేవారు. అయితే, ప్రస్తుత ఏర్పాట్ల వల్ల ఆ సంఖ్య 90 వేల నుంచి లక్షకు చేరువ అవుతుండడం విశేషం. సాంకేతికతతో పకడ్బందీ పర్యవేక్షణ: అధునాతన సాంకేతికతను వాడుకోవడంలో టీటీడీ మరో అడుగు ముందుకు వేసింది. ఏఐ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సీసీ కెమెరాల ద్వారా క్యూ కాంప్లెక్స్‌లు, మాడవీధులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

సర్వదర్శనానికి వచ్చే భక్తుల నిరీక్షణ సమయం 8 గంటలు దాటకుండా (రెడ్ మార్క్) టీటీడీ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. ఒక స్లాట్ దర్శనం కోసం మరో స్లాట్?ను ఆపకుండా నిరంతరాయంగా భక్తులను అనుమతిస్తున్నారు. స్లాటెడ్ సర్వదర్శనం 2 నుంచి 3 గంటల్లోపు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం రెండున్నర గంటల్లోపు పూర్తి అవుతోందని భక్తులు చెబుతున్నారు. శ్రీవారిని దర్శించుకునేందుకు శనివారం లక్ష మందికి పైగా భక్తులు రాగా, దర్శన సమయం 13 గంటలకు మించకుండా టీటీడీ అధికారులు అదుపు చేయగలిగారు.

సాధారణ రోజుల్లో సగటున 70,000 మందికి స్వామివారి దర్శనం కల్పిస్తున్నారు. అయితే తాజా చర్యలతో ఆ సంఖ్య 90 వేల నుంచి లక్షకు చేరువ అవుతోందని టీటీడీ అధికారులు పేర్కొన్నారు. అభిషేకం కారణంగా శుక్రవారం రోజుల్లో సాధారణంగా 65,000 మందికి మాత్రమే దర్శనం జరిగేదని, ఇప్పుడు ఆ సంఖ్య 71,000 దాటుతోందని అధికారులు వెల్లడించారు. గత 3 రోజుల్లో 2,45,686 మంది స్వామివారిని దర్శించుకున్నారు. మొత్తం రూ.11.95 కోట్ల ఆదాయం సమకూరింది. మే 2న అత్యధికంగా 91,005 మందికి దర్శన భాగ్యం లభించింది. అదేవిధంగా మే 3న అత్యధికంగా రూ.5.06 కోట్ల హుండీ ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. ఆ దర్శనాలు, సేవలు యథాతథం: సామాన్య భక్తులకు దర్శన సమయాన్ని పెంచుతున్నారు. అదే విధంగా ముందుగా నిర్ణయించిన కోటా విషయంలోనూ టీటీడీ యథాతథ స్థితిని కొనసాగిస్తుండటం గమనార్హం. శ్రీవాణి ట్రస్టు టికెట్లు, రూ.300 దర్శనం, ఎన్?ఆర్?ఐ కోటా, ఆర్జిత సేవలతో పాటు వృద్ధులు, దివ్యాంగుల దర్శనాలు ఎప్పటిలాగే నిర్దేశిత సమయాల్లో కొనసాగుతున్నాయి.

# ఎటపాక సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి

**స్థానిక సమస్యలను సత్వరం పరిష్కరించండి**
**పలు సమస్యలపై టిడిపి రాష్ట్ర నాయకులు**
**మువ్వా శ్రీనివాస్ వినతిపత్రం అందజేత**
**జిల్లా కలెక్టర్ ను సన్మానించిన ఎటపాక తెలుగు తమ్ముళ్లు**



**ఎటపాక, మే 05 (ప్రజాజ్యోతి):** ఎటపాక సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వ శ్రీనివాస్ నేతృత్వంలోని తెలుగు తమ్ముళ్ల బృందం మంగళవారం నాడు పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ ను రంపచోడవరంలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో ముందుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ దినేష్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి భద్రాద్రి సీతారామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నాయకులు మువ్వా శ్రీనివాస్ ఎటపాక మండల కేంద్రంలోని పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రానున్న వరదల దృష్ట్యా గోదావరి కరకట్ట స్లూయిజ్ లీకులు వల్ల ఎటపాకకు ప్రమాదం పొంచి ఉందని , గతంలో వచ్చిన గోదావరి వరదల ప్రభావంతో కరకట్ట లీకేజీతో ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసిందని తెలిపారు. తెలంగాణ పరిధిలో భద్రాచలం వద్ద కరకట్ట ఎత్తు పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని , అలాగే ఆంధ్రాలోని ఎటపాకలో కరకట్టను ఎత్తు పెంచి పటిష్ట పరచాలని కోరారు. అలాగే ఆంధ్ర సరిహద్దు ఎటపాక శివారులోని రాజుపేట నుండి కన్నాయిగూడెం వరకు పూర్తిగా పాడైన ఆర్ అండ్ బి రహదారి నిమిత్తం కూటమి ప్రభుత్వం రూ.4కోట్ల నిధులు మంజూరు చేసినా అధికారులు నూతన రహదారి నిర్మాణ పనులు ఇంకా ప్రారంభించలేదని , వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎటపాకలో నెలకొన్న విద్యుత్ లో–వోల్టేజ్ సమస్యను సత్వరం పరిష్కరించాలని , ఎండాకాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రంలో విద్యార్థులు చదువుకోవడానికి కనీసం పాఠశాల భవనం లేకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని , దాంతో వారు సమీపంలోని తెలంగాణలో విద్యను అభ్యసించాల్సి వస్తుందని , కాబట్టి తక్షణమే విద్యార్థుల సౌకర్యార్థం నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని కోరారు. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఎటపాక మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో ముఖ్యంగా డ్రైనేజీలు , వీధి దీపాల ఏర్పాటు , త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని , ఆయా గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం అంతర్గత సిసి రోడ్లను నిర్మించాలని , ప్రజలకు వేసవి దృష్ట్యా ఎటువంటి మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. దాంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆయా సమస్యలపై స్పందిస్తూ తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు టిడిపి నాయకులు మువ్వా శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోడేటి రవికుమార్ , మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , బీసీ సెల్ నాయకులు గోసుల వీర్రాజు , ఎస్సీ సెల్ నాయకులు పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రైతుల గోడు పట్టదా

**మొక్కజొన్న రైతులకు క్వింటా 2,400 మద్దతు ధర ఇవ్వాలి**
**నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి**
**సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్)**

**నంద్యాల:మే= 05 ప్రజాజ్యోతి** మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ... సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన నిర్వహించి అనంతరం తహశీల్దార్ నాగమణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్న, ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, నాగేశ్వరరావు లు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్వింటా మొక్కజొన్నకు గరిష్ట మద్దతు ధరల ప్రకారం 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని, నంద్యాల జిల్లాలో రబీ సీజన్లో సుమారు15వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని, మార్చి చివరి నుండే మొక్కజొన్న పంట మార్కెట్ కు వచ్చిందని, కేంద్ర ప్రభుత్వం క్వింటా మొక్కజొన్నకు 2,400 రూపాయలు మద్దతు ధర ప్రకటించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే విషయంలో ముందుకు రాకపోవడంతో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి క్వింటా మొక్కజొన్నను 1,700 లోపు కొనుగోలు చేస్తున్నారని , దీనివల్ల క్వింటాకు 700 చొప్పున ఎకరానికి 21వేల నష్టం రైతులకు వస్తున్నది, మొక్కజొన్న పండించిన రైతాంగంలో చిన్న, సన్నకారు, కౌలురైతులే అధిక సంఖ్యలో ఉన్నారు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కి, కోత, నూర్పిడి, ట్రాక్టర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని, కొన్ని ప్రాంతాల్లో కౌలురెట్లు కూడా పెరిగాయి, మార్కెట్లో లభిస్తున్న ధర చూస్తే కనీసం సాగు ఖర్చులు వస్తాయని గ్యారెంటీ కూడా కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తూ మొక్కకొన్న రైతులు మార్కెట్లో అమ్ముకున్న ధరకు, మద్దతు ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెల్లించటానికి కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని కోరారు, కానీ ఇంత వరకు అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ మొక్కజొన్న కొనుగోలు చేయటానికి ఎటువంటి నిర్ణయం జరగలేదు, వ్యత్యాస ధర చెల్లించడానికి కూడా ఎటువంటి చర్యలు చేపట్లేదు, పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కజొన్నను మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి, కానీ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం రైతుల గోడు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏపీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు



సోమన్న, నాగేశ్వరరావు, చంద్రమోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రదీప్, ఉదయ్, పూసల రాముడు, ధనుంజయ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## 35 మందికి ఉచిత కంటి పరీక్షలు.




**ముత్తుకూరు,మే 5( ప్రజా జ్యోతి )** మండలంలోని పైనం పురం గ్రామ పంచాయితీ దేవరదిబ్బ గిరిజన కాలనీలో మంగళవారం, సిఆర్. ఐ డబ్ల్యూ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో 35 మంది కి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పం పిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతి నిధులు మాట్లాడుతూ కంటి చూపు విషయంలో రైతులు, కూ లీలు తగు జాగ్రత్తలు వహించాలని మనిషి జీవన విధానంలో అతి ముఖ్యమైన కంటి చూపు ప్రధానమని పై సంస్థ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడంతోపాటు ఎల్వి,ప్రసాద్ హాస్పి టల్ వారి సహకారంతో ఉచిత ఆపరేషన్ లు జరిపించే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా దాతలు ఎవరైనా సహ కరిస్తే ఉచితంగా కంటి అద్దములు ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతి నిధులు తెలిపారు,ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ కె, విజయ్ ,యరమల శ్రీనివాసులు ,క్రిప్ప్రతినిధులు కన కాద్రి, గురుదేవి ముత్తుకూరు మండల ఆర్గనైజర్,అనుబ్. స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 6 వ తేదీ న నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

**ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**



**నంద్యాల: మే=05 ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చిహ్నంగా నంద్యాల పట్టణంలో నూతనంగా నిర్మించనున్న నంద్యాల జిల్లా టీడీపీ కార్యాలయ భూమి పూజ కార్యక్రమం ఈనెల 6వ తేదీన నూనెపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి కలిసి క్షేత్రస్థాయిలో సమీక్షించారు. కార్యాలయ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాయకులు అధికారులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని వారు తెలిపారు . ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, ప్రభుత్వ నామినేటెడ్ పదవులు పొందిన ప్రముఖ నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. నంద్యాల జిల్లా నలుమూలల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో పార్టీకి శాశ్వత భవనం అందుబాటులోకి రావడం ద్వారా పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని వారు అన్నారు.

## పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ గెలుపు హర్షనీయం

**మిఠాయిల పంచిపెట్టిన బీజేపీ నాయకులు**

**కూనవరం, మే 05 (ప్రజాజ్యోతి):** దేశ రాజకీయాల్లో తిరుగులేని విజయాలు సాధిస్తూ ప్రజల మద్దతు సంపాదిస్తున్న భారతీయ జనతా పార్టీకి పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో వచ్చిన విజయాలు హర్షణీయమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు కరక పవన్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కలిసి విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమి కుతంత్రాలు, మమత పాలనలో జరిగిన అరాచకాలు, కమ్యూనిస్టుల అవినీతి, మహిళా రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడటమే ఓటమికి కారణమని విమర్శించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు మరియు ఇండియా కూటమి భారత రాజకీయాల్లో కనుమరుగవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నారని, ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని ఆకర్షణీయంగా చూస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నోముల రామారావు, పాయం వెంకయ్య, జిల్లా కార్యదర్శి బుర్ర కామేశ్వరి, ముత్యాల రాంబాబు, తూర్లపాటి కృష్ణార్జునరావు, అంగరీ నటరాజ్, ఎడ్ల వెంకన్న, కారం ధారయ్య, నోముల సత్యనారాయణ, ఉయిక రత్తయ్య, సాలాది రాఘవేంద్ర



కుమార్, మడకం చంద్రయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్ర కలిగిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**హోళగుంద, మే 5, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని నాగరకన్వి గ్రామ రైతులకు మంగళవారం నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు,టిడిపి యువనాయకులుఅర్హులైన రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రారావి సిద్దు, షాలి.అమాన్ మాట్లాడుతూ,గతంలో రైతుల పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలను ముద్రించడం స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని, అది రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని ధ్వజమెత్తారు."పాస్ పుస్తకం అనేది రైతు కష్టార్జితానికి గుర్తింపనీ,దానిపై రాజకీయ ముద్రలు వేయడం సరికాదన్నారు. ఇప్పుడు రైతులకు వారి హక్కులను పూర్తి గౌరవప్రదంగా తిరిగి అందిస్తున్నామని తెలిపారు.శ్రీ భూ వివాదాలకు తావులేకుండా, పారదర్శకంగా రైతులకు యాజమాన్య హక్కులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తమ భూములకు సంబంధించిన అధికారిక పత్రాలు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం వీఆర్వో సురంజిని,రైతులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభంజనానికి అద్దం పట్టిన ఎన్నికల ఫలితాలు

**బీజేపీ సీనియర్ నేత పులుసు పుల్లారావు హర్షం**
**అభివృద్ధి, సంక్షేమమే బీజేపీ గెలుపుకు సోపానాలు**



**ఎటపాక, మే 05 (ప్రజాజ్యోతి):** దేశ రాజకీయ యవనికపై భారతీయ జనతా పార్టీ అప్రతిహత విజయయాత్ర కొనసాగుతోందని బీజేపీ సీనియర్ నాయకులు పులుసు పుల్లారావు పేర్కొన్నారు. తాజాగా పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో వెలువడిన ఎన్నికల ఫలితాలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ప్రజలు పట్టం కట్టారని ఆయన తెలిపారు. అలాగే తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతం గణనీయంగా పెరిగిందని చెప్పారు. మంగళవారం ఎటపాక మండలం గన్నవరం గ్రామంలోని తన నివాసంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి విజయ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ, అపార మేధావి మరియు విశ్వగురువు అయిన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అగ్రరాజ్యాల సరసన నిలుస్తోందని కొనియాడారు. "వికసిత్ భారత్ -- 2047" అనే మహత్తర లక్ష్యంతో భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత శక్తిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని వివరించారు. దేశాభివృద్ధి కోసం మోదీ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీజేపీ విజయాలు కేవలం రాజకీయ గెలుపులు మాత్రమే కాకుండా పేద, మధ్యతరగతి వర్గాల ఆశల ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత, "సబ్ కా సాత్ -- సబ్ కా వికాస్" నినాదంతో కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి దరి చేరిందని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భారత్ ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకుంటోందని, ఇదే దిశలో కొనసాగితే 2047 నాటికి భారత్ ప్రపంచానికే దిక్సూచిగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర పథకాలు గ్రామ గ్రామానికి చేరేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవాలయం హుండి లెక్కింపు



**ఎమ్మిగనూరు మే 05(ప్రజా జ్యోతి ):** ఈ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం హుండి ఈ రోజు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మాచాని నీలమురళీధర్,ఖీఖీవీ శివశంకర్ ,శ్రీకాంత్ ,జూ రాంప్రసాద్ ,సాయికుమార్ , శివకేశవ వారి అధ్వర్యం లో లెక్కించడం జరిగినది . హుండి మొత్తము రు.3,71,695– వచ్చినది.ఇది 12 నెలలు హుండీ. లెక్కించమన్నారు.ఈ కార్య కమం లో మహేష్ కుమార్, రాజు ,మరియు గడిగెచంద్రమోహ న్, తిమ్మప్ప, కె.గోవిందు, మోని ఖడ్గవీర, మోనిరెడ్డి,ఎం. పరమేష్,లోకప్ప ,కె.నాగిరెడ్డి,చెడ్డె నాగిరెడ్డి ముత్తైదు కొడుకులు,సాల్వాజి లు దేవస్థానము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు కూనవరంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

**ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొననున్నారు**





**కూనవరం, మే 05 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ విస్తృత స్థాయి పార్టీ సమావేశం నేడు (బుధవారం) జరగనుంది. ఈ సమావేశం స్థానిక సినిమా హాల్లో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది.రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి, నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించబడుతోంది.నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నారు.మండలంలోని గ్రామ స్థాయి నాయకులు, బూత్ లెవల్ కోఆర్డినేటర్లు, బూత్ ఇంచార్జులు, యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులు, సొసైటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఈ వేదిక ద్వారా తమ ప్రాంతాల సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు యడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సమక్షంలో జరిగే ఈ ముఖాముఖి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మీడియా ప్రతినిధులు కూడా హాజరుకావాలని కోరారు.మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ







**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...!**

**ఏడీఏ చెంగళ రాయుడు, ఏ ఓ ఆనంద్ లోకదళ్**

**హోళగుంద, మే 5, ప్రజా జ్యోతి న్యూస్ –** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా హోళగుంద మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తన దుకాణాల్లో ఆలూరు ఏడీఏ ఎం. చెంగళ రాయుడు, మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్థానిక కోరమండల్ ఫెర్టిలైజర్స్, బిస్మిల్లా ఫెర్టిలైజర్స్, జువారీ ఫార్మ్ హబ్ లిమిటెడ్ ప్రసన్న ఆంజనేయ సీడ్స్,కిసాన్ మాల్ తదితర దుకాణాలను అధికారులు పరిశీలించారు. షాపుల్లోని విత్తనాల లైసెన్స్‌లు, అనుమతి పత్రాలు మరియు స్టాక్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలర్ రైతులకు నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి ధరలకే విక్రయించాలని అన్నారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మినా, అనుమతి లేని లేదా నకిలీ విత్తనాలు విక్రయించినా అటువంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా విత్తనాలు, ఎరువులు లేదా పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు ఖచ్చితంగా నగదు రసీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. అనుమతి పొందిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు ఆ బిల్లును జాగ్రత్తగా దాచుకోవాలని సూచించారు. విత్తన మొలకలో గానీ, పంట ఎదుగుదలలో గానీ సమస్యలు తలెత్తితే.. తయారీదారుల నుండి నష్టపరిహారం పొందడానికి విత్తన కొనుగోలు బిల్లు అత్యంత కీలకమన్నారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ లేదా లూజు విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వి ఎ ఓ విరుపాక్షి, మండల వ్యవసాయ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యం...
# బొడ్డుమామిడిలో గిరిజనులకు చైతన్య సదస్సు

**గంజాయి మాయలో పడొద్దు...**

**యువత భవిష్యత్తును కాపాడుకోండి**

**ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఎస్సై చరణ్ నాయక్ పిలుపు**



**మోతుగూడెం/బొడ్డగండి, మే 5 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా బొడ్డగండి గ్రామ పంచాయితీ పరిధిలోని బొడ్డుమామిడి గ్రామంలో గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చింతూరు ఏఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై చరణ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గిరిజనులకు ప్రత్యేక చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ పాల్గొని యువతకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా వంటి అక్రమ వ్యవహారాల్లో దళారుల మాటలు నమ్మి అనేక మంది యువకులు జైలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ఆశపడి యువత ప్రమాదకరమైన మార్గాలను ఎంచుకుంటోందని, దీంతో వారి జీవితాలు నాశనమవుతున్నాయని హెచ్చరించారు. కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యువత బాధ్యతగా ఆలోచించి టూరిజం, అభివృద్ధి, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయాభివృద్ధిపై దృష్టి పెట్టి మేలైన జీవనం సాగించాలని కోరారు. స్థానిక ఎస్సై చరణ్ నాయక్ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం చట్టాలు మరింత కఠినంగా అమల్లో ఉన్నాయని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వ్యక్తులతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వం అందించే పలు సంక్షేమ లబ్ధులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ప్రజలు వినియోగించే ప్రతి వాహనానికి పూర్తి రికార్డులు, పత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే భారీ మొత్తంలో జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా మెలిగి చింతలేని, సురక్షితమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సూర్యప్రకాశ్ రావు, పోసయ్య, సాధల లంగారెడ్డి, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు పూర్తి పరిహారం ఇచ్చాకే గ్రామాలు ఖాళీ చేయించాలి

**సీపీఐ మండల కార్యదర్శి రాము**

**ఖాళీ చేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పరిహారం ఇవ్వాల్సిందే**

**మిగులు భూములకు పరిహారం ఇచ్చాకే గ్రామాలు ఖాళీ చేయించాలి**



**వేలేరుపాడు : 05 మే వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** మండలంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన నష్టపోతున్న ప్రతి కుటుంబానికి ప్యాకేజీ ఇచ్చాకే తరలించాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో మంగళవారం డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలలో అధికారులు పర్యటిస్తూ జూన్ నాటికి ఖాళీ చేయాలని చెప్పటం సమంజసం కాదన్నారు. ఖాళీ చేయమనే గ్రామాల్లో చాలామందికి ప్యాకేజీలు రాలేదని అన్నారు. ఆయా కుటుంబాలకు న్యాయం చేయకుండా తరలించాలని ప్రయత్నం మానుకోవాలన్నారు. తరలించే ప్రతి గ్రామంలో నిర్వాసిత కుటుంబాలకు రావలసిన నష్టపరిహారం, పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా అందించిన తర్వాతే తరలించాలన్నారు. 10 సంవత్సరాల క్రితం చేసిన అవకతవకల సర్వేల ద్వారా నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయన్నారు. మిగులు భూములను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు, అన్ని ఆధారాలు ఉన్న నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలన్నారు. తప్పులతడకగా ఉన్న కాంటూర్ లెక్కలను సరిచేయాలన్నారు. తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ప్యాకేజీ వర్తింప చేయాలన్నారు. 41 కంటూరు పరిధిలోని తరలించే ప్రతి గ్రామంలో ఉన్న నిర్వాసిత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించకుండా బలవంతపు తరలింపు పూనుకుంటే పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

# కోయత్తోర్ బాట ప్రతినిధులకు తెలంగాణా సారస్వత పరిషత్తు లో సన్మానం



**చింతూరు మే 5 ప్రజా జ్యోతి** కోయత్తోర్ బాట ఆదివాసి బాలసాహిత్యంలో కొత్త పుంతలు తొక్కుతోంది తెలంగాణా సారస్వత పరిషత్తు( హైదరాబాద్) ఆధ్వర్యం లో శ్రీమతి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం మే 4, 5 తేదీలలో పరిషత్తు ఆడిటోరియం లో జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల లో ఉన్న అనేక మంది బాల సాహితీ వేత్తలూ , బాల సాహితీ మిత్రులు పాల్గొని చర్చల లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సమ్మేళనంలో 4 ప్రధాన అంశాలు క్రోఢీకరించారు. ప్రారంభ సమావేశం తర్వాత బాల సాహిత్యం – వర్త మానం, భవిష్యత్తు అనే అంశం పై చర్చ జరిగింది. గిరిజన, ఆదివాసీ భాషలలో బాల సాహిత్యం అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు డా. అమ్మిన శ్రీనివాసరాజు అధ్యక్షత వహించగా సమావేశ కర్తగా శ్రీమతి పైడి మర్రి గిరిజ వ్యవహరించారు. రెండు రాష్ట్రాల నుండి పాల్గొన్న ప్రతినిధులు తమ అభిప్రాయాల నూ , తమ భాష లో బాలా సాహిత్యం లో వచ్చిన అభివృద్ధిని సదస్సుకు వివరించారు . కొలామి భాష పై ఆత్రం మోతీరాం వివరించారు . కోయ భాషలో వస్తున్న బాల సాహిత్యం పై కోయత్తోర్ బాట నుండి సదస్సు కు హాజరైన గంగదేవు యాదయ్య , తెల్లం కృష్ణయ్య ఇరువురు ప్రసంగించారు. గత 25 ఏళ్ల కాలం లో కోయ బాల సాహిత్యం లో జరిగిన విశేష కృషి నీ , అభివృద్ధినీ ఉదాహరణలతో సహా వివరించారు. మొదటి తరం రచయితలు తయారౌతున్న క్రమాన్ని యాదయ్య వివరించారు. ఇటీవలే విడుదలైన విజ్జ, గాలీ– గాలీ -- కుక్కు , ఆలిం -- బిలిం -- కోటై పుస్తకాలను సభికులకు పరిచయం చేస్తూ మొదటి తరం రచయితలు తయారు కావడాని కి గత 25 ఏళ్ళు గా కోయత్తోర్ బాట కృషిని వివరించారు. చదువు మధ్యలో మానివేసిన తానూ కోయత్తోర్ బాట లోనే 10 తరగతి చదువుకున్నానని , నాలాగే ఇంకా ఎంతో మంది చదువుకున్నారని , అనేక మంది రచయితలు గా ఎదుగుతున్నారని వివరిస్తూ రాసిన పాటలను తెల్లం కృష్ణయ్య వినిపించగా సభికులు ఆశ్చర్య చకితులైయ్యారు . ఈ క్రమం లో ఎదిగింది తానొక్కడినే కాదని ఇంకా 30 కి పైగా కోయ బాల సాహిత్యం రాసే కవులు ఉన్నారని సభికులకు తెలియ జేశారు. సభికులలో చాలా మందికి 'కోయ ' భాష అర్థం కానందున తానూ పాడిన పాటల అర్థాలు వివరించగా సభికులు చప్పట్లతో తమ ఆనందం , ఆమోదం తెలియ జేశారు. సదస్సు లో ప్రసంగించిన గంగాదేవు యాదయ్య , తెల్లం కృష్ణయ్య ఇరువురు నీ శాలువాలతో సత్కరించినారు. కోయత్తోర్ బాట కృషినీ , కోయ భాషలో వారు సాధిస్తున్న ప్రగతినీ అనేక సీనియర్ రచయితలు ప్రశంసించినారు. ఆకాశవాణి , ఆదిలాబాద్ డైరెక్టర్ గా పని చేసి గోండీ , కొలామీ భాషలకు ఎంతో ప్రాచుర్యం కల్పించిన సుమనస్పతి రెడ్డి కోయ భాషలో వస్తున్న అధ్భుతమైన సాహిత్యాన్ని ఇతర ప్రాంతాలకూ విస్తరించాలని సూచించారు. కోయ భాష లో వస్తున్న ఈ స్ఫూర్తి దాయక మైన బాల సాహిత్యాన్ని ఇతర ఆదివాసీ భాషల వారికి పరిచయం చేయాలనీ , వీరి కార్య శాలల మోడల్ అందరికీ అందుబాటులోకి రావాలనీ , అందుకు సారస్వత పరిషత్తు సహకరిస్తుందనీ , తెలంగాణా సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా . జె. చెన్నయ్య పేర్కొన్నారు. ఈ బాల సాహిత్య సమ్మేళనం లో 90 మందికి పైగా బాల సాహితీ వేత్తలూ , బాల సాహితీ మిత్రులు పాల్గొనడం ఇటీవలి కాలం లో ఇదే మొదటి సారి అని కార్యక్రమ సమీక్ష నిర్వహించిన ప్రముఖ బాల సాహితీ వేత్త గరిపెల్లి అశోక్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు . ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా పద్మభూషణ్ డా.కే.ఐ . వరప్రసాద్ రెడ్డి విచ్చేశారు , ప్రముఖ రచయిత ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహించారు.

**పలు వివాహాలలో పాల్గోన కాటసాని రామిరెడ్డి**

బనగానపల్లె : మే= 05ప్రజాజ్యోతి బనగానపల్లె నియోజకవర్గంలో పలు వివాహ,శు



భకార్యక్రమాల్లో పాల్గొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్న నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ,అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ,అంకిరెడ్డిపల్లె వైఎస్సార్సీపీ నాయకులు కేపి రామ్మోహన్ రెడ్డి పాల్గోన్నారు.

# ప్రత్తిపాడు అడిషనల్ కోర్టు ప్రారంభానికి హైకోర్టు జడ్జీలకు ఆహ్వానం



**కాకినాడ జిల్లా మే 05 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడులో నూతనంగా నిర్మితమైన అడిషనల్ కోర్టు ప్రారంభోత్సవాన్ని ఈనెల 10న నిర్వహించనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులను ఆహ్వానించేందుకు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కార్యవర్గం మంగళవారం అమరావతిలోని హైకోర్టుకు వెళ్లింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు,ప్రధాన కార్యదర్శి బొంగులూరి మధుబాబు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మంచికంటి శ్రీనివాస భారతి,లైబ్రరీ సెక్రటరీ లింగంపల్లి శివకుమార్,కార్యవర్గ సభ్యులు కూచిమంచి సూర్య ప్రకాశరావు,రాయి అచ్యుత రామారావు,అలాగే సీనియర్ న్యాయవాదులు కొల్లా వీర్రాజు,అనుసింగరాజు కుక్కుటేశ్వరరావు,పలివెల నాగేంద్రరాజు,కాపిశెట్టి శ్రీనివాసరావు తదితరులు హాజరై హైకోర్టు జడ్జిలను ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి...

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య డిమాండ్**




**బనగానపల్లె : మే = 05 ప్రజాజ్యోతి** దేశంలో ఎన్నడూ లేని విధంగా వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా రూ.993 పెంచడం దుర్మార్గం అని ఈ ఏడాది కాలంలో మూడుసార్లు పెంచి పేదల నడ్డి విరిచారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా చిరు వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, రాబోయే రోజుల్లో గృహ అవసరాల సిలిండర్ ధర కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం నెలకొన్నా... పెట్రోల్, ఉంటుందని నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని మోడీ కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలు మోసం చేశారని మోదీ ప్రభుత్వ హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న-చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఇప్పటికే ధరలు పెరుగుదలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని, వాణిజ్య సిలిండర్ ధర పెరగడంతో రోడ్ల పక్కన చిరు వ్యాపారుల జీవితాలు దుర్భరంగా మారే ప్రమాదం ఉంటుందని పెరిగిన సిలిండర్ ధరను తక్షణమే ఉపసంహరించాలని మోదీ... అధికారం చేపట్టిన తర్వాత ధరల పెరుగుదలను నియంత్రించకుండా పేదలను అణగతొక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.. ఐదురాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తక్షణమే వాణిజ్య సిలిండర్ ధర పెంచి షాక్ ఇచ్చారని రెండు మూడు రోజులలో తిరిగి పెట్రోలు డీజిల్ ధరలు పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన వాణిజ్య సిలిండర్ ధరలను ఉపసంహరించు కోవాలని లేని పక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సన్నద్ధమవుతుందని పై నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి శివ నాగయ్య మతేష్..నాయుడు ఆచారి సుబ్బయ్య పాల్గొన్నారు

# గొడిగనూరులో పోలీస్ పికెటింగ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆళ్ళగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు..........




**చాగలమర్రి , మే 05( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి మండలం గోడిగనురు గ్రామంలో పోలీస్ పికెటింగ్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ శ్రీనివాసరావు. సచివాలయంలోని సిబ్బంది యొక్క పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గొడుగనూరు గ్రామంలోని పోలీస్ పికెటింగ్ పనితీరు గురించి తెలుసుకుని పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్ఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజారెడ్డి , పోలీస్ సిబ్బంది , సచివాలయం సిబ్బంది , గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# గంగలమ్మ తల్లి జాతరలో గిరిజన సంస్కృతికి ఘన వందనం..
# గిరిజన పెద్దలకు ఎంపీటీసీ కరకా వెంకటరమణ సన్మానం

## గంగలమ్మ తల్లి పండుగలో గిరిజన సంప్రదాయాలకు ఘనాభివందనం
## సంస్కృతిని కాపాడుతున్న గిరిజన పెద్దలకు ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఘన సన్మానం

**మోతుగూడెం మే 5 ప్రజా జ్యోతి.** పోలవరం జిల్లా, బొడ్డగండి గ్రామ పంచాయితీ, మంగంపాడు గ్రామం :మంగంపాడు గ్రామంలో గ్రామస్థులు శ్రీ శ్రీ శ్రీ గంగలమ్మ తల్లి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. కోలాటాలు, గిరిజన సాంప్రదాయ నృత్యాలు, డప్పుల మోతల మధ్య గ్రామ వీధుల్లో ఊరేగింపుగా అమ్మవారి గుడి వరకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను తరతరాలకు అందిస్తూ వాటి పరిరక్షణకు కృషి చేస్తున్న గిరిజన పెద్దలను స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి అభినందనలు తెలియజేసి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కరకా వెంకటరమణ మాట్లాడుతూ, ఆదివాసీ గిరిజన పండుగలు కేవలం ఆచార పరమైన వేడుకలు మాత్రమే కాదని, మారుతున్న జీవన విధానంలో పాశ్చాత్య ప్రభావాల మధ్య మన మూలాలను, మన సాంప్రదాయాలను నేటి తరానికి పరిచయం చేసే జీవంతమైన వేదికలని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన జీవనశైలి, ఆచార వ్యవహారాలు, గ్రామీణ సంస్కృతిని రక్షించుకోవడానికి ఇటువంటి పండుగలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఆదివాసీలు స్వచ్ఛమైన మనసుతో అందరినీ ఆదరించే సహృదయులని, వారి సంస్కృతి నేటి ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ముఖ్యంగా యువతలో తమ మూలాలపై గౌరవం, చైతన్యం కలిగించేందుకు గిరిజన పెద్దలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ప్రపంచీకరణ వల్ల వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూనే మన సంస్కృతి, సంప్రదాయాలను మరువకూడదని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పోలవరం జిల్లా కలెక్టర్ హాజరుకావాల్సి ఉన్నప్పటికీ, చివరి నిమిషంలో ఇతర అధికారిక కార్యక్రమాల



కారణంగా రాలేకపోయారని, వారు వచ్చి ఉంటే మరింత ఆనందంగా ఉండేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు శరంకోట అబ్బాయిరెడ్డి, నైని లింగారెడ్డి, అందల సన్యాసిరెడ్డి, మరిగెల లక్షయ్య, నైని ధర్మయ్య, పలువురు ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలి

వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు.



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (ప్రజా జ్యోతి) కడప జిల్లా చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ంలో ఆశా కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేసి నక్క లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి. ఓబులేసు మాట్లాడారు. ఈరోజు ప్రపంచ ఆస్తమా దినోత్సవం సంద ర్భంగా క్షయ వ్యాధి రోగగ్రస్థులకు పౌష్టికాహారం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కొత్త రాజువారిపేటకు చెందిన “ఎడిఎస్ సాఫ్ట్వేర్ టెక్నాలజీ మేనేజింగ్ డైరెక్టర్ పంగా శివ శేఖర్ గారు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరి ధిలో నీ గ్రామాలలో ఉండే 8 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఒక్కొ క్కరికి రెండు కేజీల గోధుమపిండి, మూడు కేజీల బియ్యం, ఒక కేజీ వేరుశెనగ, బెల్లం, కందిబేడలు , ఒక డజను గ్రుడ్లు, జామ, అరటి పండ్లు, క్యారెట్, పచ్చి మిర్చి, టమో టాలు, ఆలుగడ్డలు , పాల కూర, గోంగూర తదితర వంట సరుకులు రోజులకు డాక్టర్ ఓబులేసు గారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి రోగగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘ వయ్య,సూపర్ వైజర్ఆర్.భవానీ, టి బి సూపర్ వైజర్ సురేష్,యం ఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, “ఎ డి ఎస్ సాఫ్ట్వేర్ టెక్నాలజీ టీమ్ మెంబెర్స్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యామ్ గేట్లు విజయవంతంగా బిగింపు

ఖరీఫ్‌కు నీటి భరోసా



**లిహోళగుంద,మే 05,ప్రజా జ్యోతి న్యూస్ -** తుంగభద్ర డ్యామ్ గేట్లను గడువులోగా విజయవంతంగా బిగించడం ద్వారా ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి భరోసా కలిగిందని తుంగభద్ర ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ--1 చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల ఈ విజయాన్ని సాధించగలిగామని అన్నారు. గత ఏడాది భారీ వరదల కారణంగా తుంగభద్ర డ్యామ్ 19వ గేటు దెబ్బతినడంతో పెద్ద మొత్తంలో నీరు వృథాగా నదిలోకి విడుదల చేయాల్సి వచ్చిన విషయం గుర్తు చేశారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి వెంటనే స్పందించి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, నీటి నిపుణులను పంపించి స్టాప్‌లాక్ వ్యవస్థ ద్వారా గేటును బిగించి డ్యామ్‌లోని నీటిని కాపాడిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.ఇటీవల గడువులోగా మొత్తం 33 గేట్లను బిగించడం ద్వారా డ్యామ్ సురక్షితంగా మారిందని, ఇందుకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తుంగభద్ర బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో కీలకమైందని అభినందనలు తెలిపారు.ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం ప్రసాద్ ఆధ్వర్యంలో దాదాపు రూ.200 కోట్లతో రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా వేదావతి నది హగరి వంతెన మరమ్మత్తులు, హోళగుందలో అదనపు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం వంటి పనులను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. జలధార, జలహారతి పథకాల ద్వారా చేపడుతున్న పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ వాటా మేరకు తుంగభద్ర డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, మందుల ధరలను పెంచితే రైతులు తీవ్రంగా నష్టపోతారని,ఈ ధరలను నియంత్రించి రైతులకు భారం తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, బాబి, విజయ్ గోపి, మహబూబ్ బాషా, అల్తాఫ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత సమాజ అభివృద్ధికి బలమైన పునాది



ఆలూరులో మహిళల భద్రతపై అవగాహన సదస్సు..





**శక్తి యాప్ వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు**

**ఆలూరు/హోళగుంద,మే 5,ప్రజా జ్యోతి న్యూస్-** మహిళలపై జరిగే లైంగిక వేధింపులు,అత్యాచారాలు,కుటుంబ వివాదాలు తదితర అంశాలపై మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, డీఎస్పీ వెంకట్రామయ్య, సి ఐ రవి శంకర్ రెడ్డి, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుం టోందన్నారు.ఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి గోప్యత, భద్రతకు పూర్తి హామీ ఇస్తామని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన “శక్తి యాప్”ను ప్రతి మహిళ డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని చెప్పారు. బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన డీఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ నిత్యజీవితంలో ఇంకా కొన్ని గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న వయసులో పెళ్లిళ్లు జరపడం వల్ల పిల్లలు తమ భవిష్యత్తును



కోల్పోతున్నారని, ఇది చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎక్కడైనా తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కుటుంబ బాధ్యతలపై అవగాహన మహిళలు కుటుంబంలో కీలక పాత్ర పోషించాలని అధికారులు సూచించారు. ఇంట్లో భర్తలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా నిరోధించడంలో మహిళల పాత్ర ముఖ్యమని తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, కుటుంబ సభ్యుల భద్రత కోసమే అలాంటి చర్యలను అడ్డుకోవాలని సూచించారు. అవసరమైతే ఆర్థిక నియంత్రణ ద్వారా కూడా అలవాట్లను నియంత్రించవచ్చని అవగాహన కల్పించారు. టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలపై వేధింపులు,దాడులపై కఠిన చర్యలు తీసుకుంటూ భద్రతను బలోపేతం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, ఆశా వర్కర్లు, మహిళా పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. పోలీసుల భద్రత మధ్య సదస్సు విజయవంతంగా నిర్వహించారు...

## పాలీసెట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చూపిన అజీమ్ బ్రిలియంట్ విద్యార్థిని..........






**చాగలమర్రి , మే 05 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** పాలీసెట్ 2026లో దాదాపుగా 1,63,000 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ చాటిన నంద్యాల జిల్లా చాగలమర్రి అజీం బ్రిలియంట్ విద్యార్థి కె .ఆనంద కుమారి 95 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4077 వ ర్యాంక్ సాధించింది. తన కృషి, పట్టుదల, సమయపాలన మరియు గురువుల మార్గదర్శకత్వం కలిసి ఈ గొప్ప విజయాన్ని సాధించడానికి దోహదపడింది . ఈ ఫలితం తన ప్రతిభకు నిదర్శనం మాత్రమే కాకుండా, మా పాఠశాలకు కూడా గర్వకారణంగా నిలిచింది అని కరస్పాండెంట్ అన్సర్ బాష తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముల్లా షబ్బీర్ అహమ్మద్ మాట్లాడుతూఈ విజయము భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రేరణగా నిలవాలని కోరుకుంటూ, ఈ విజయం మరెందరికో ఆదర్శంగా నిలువాలని , భవిష్యత్తులో కూడా ఇలానే మరిన్ని విజయాలను సాధించి, మీ తల్లిదండ్రులకు, గురువులకు, మరియు పాఠశాలకు మరింత కీర్తి తేవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు .

## చంద్రబాబు ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వ....

రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ



**నందవరం మే 05(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని స్థానిక నదికీరవాడి గ్రామంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల టిడిపి మండల కన్వీనర్ ఖాసీంవాలి పూలచింత బండే గురుస్వామి రెవెన్యూ అధికారుల రీ సర్వే మహేష్ఆధ్వర్యంలో రైతులకు రాజముద్ర ఫోటో ఉన్నపట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేయడంజరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల ఆస్తులకు మూర్ఖంగా తన ఫోటోవేసుకోవడం జరిగిందన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడి రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గెలిచిన తర్వాత రైతుల పాసు పుస్తకాలు వాటిపై జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించి రాజ్యముద్రత కూడిన పాసుపుస్తకాలు పంపిణీచేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ వీరారెడ్డి, వీరేష్, డీలర్ బజార్ గజేంద్ర రెడ్డి ఆదిశేషులు తిప్పారెడ్డి మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నె మండలంలో ఉపాధి హామీ పనుల తనిఖీ




**చింతకొమ్మ దిన్నె శ్రీరామ్ మే 05** సి.కె. దిన్నె మండలంలోని పాపాసాహెబ్ పేట గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎం.పి.డి.ఓ (వీణా) గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత మరియు కూలీల హాజరుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ముఖ్య అంశాలు:కూలీల సంఖ్య: గ్రామాల్లో ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్యను మరింత పెంచాలని సిబ్బందిని ఆదేశించారు.వేతనాల పెంపు: కూలీలకు సగటున రోజుకు 300/- తగ్గకుండా వేతనం లభించేలా పనులు చేయించాలని సూచించారు. పని వేళలు: ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయమే పనికి వచ్చి, తమకు కేటాయించిన కొలతల ప్రకారం పని పూర్తి చేసుకుని త్వరగా వెళ్లాలని సూచించారు. వసతులు: పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బంది కలగకుండా మంచినీరు మరియు మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. పాల్గొన్న అధికారులు: ఈ తనిఖీ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ గారితో పాటు ఈ క్రింది అధికారులు పాల్గొన్నారు: రామానుజుల రెడ్డి – ఏ.పి.ఓ మహబూబ్ అలీ – సాంకేతిక సహాయకులు (సాంకేతిక సహాయకుడు) జారీ చేసిన ఎం.పి.డి.ఓ

## గ్రామస్తులకు భద్రత సూచనలు

ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి



**మే 5 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని నార్జంపల్లి గ్రామంలో పోలీసులు సిబ్బందితో కలిసి ఫుట్ పట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలతోఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి నేరుగా మాట్లాడి వారి సమస్యలు, భద్రత అంశాలపై చర్చించారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా వ్యవసాయ పరికరాలను సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు.

# పదొవతరగతిఫలితాలలోమెరిసిన ఆణిముత్యాలకు ఎమ్మెల్యే ఎంజీఆర్ ఘన సన్మానం





**తేది. 05/05/2026.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులే రేపటి భావి భారత నిర్మాతలు – ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. మండల స్థాయి టాపర్లకు ఎమ్మెల్యే గౌరవం.. విద్యాశాఖ అధికారుల ప్రశంసలు..విద్యార్థుల విజయాన్ని వేడుకగా జరిపిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ప్రధమ మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచిన ఐదు మండలాల విద్యార్థులను పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల కె ఎస్ ఎం ప్లాజా నందు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఘనంగా సత్కరించారు.నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మెరిట్ విద్యార్థులకు ఈ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ "నేటి విద్యార్థులే రేపటి దేశ భాగ్యవిధాతలు. ఇటీవల విడు దలైన పదవ తరగతి ఫలితాల్లో మన ఐదు మండలాల పరి ధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, మన ప్రాంతానికి గర్వ కారణంగా నిలిచారు.ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ప్రతి విద్యార్థి పట్టుదల, కృషి అభినందనీయం.చదువు అనేది కేవలం మార్కుల కోసం మాత్రమే కాదు, క్రమశిక్షణతో కూడిన ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఒక మార్గం. విద్యార్థులు ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించి ఉన్నత శిఖరాలను అధి రోహించాలి.విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్రతో పాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది. ముఖ్యంగా ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా రాణించడం శుభపరిణామం. విద్యారంగ అభివృద్ధికి మన ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డిఈఓ, డిప్యూటీ డీఈఓ ముఖ్య అతిథులుగా పాల్గొని, విద్యార్థులకు వారి భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు.అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపా ధ్యాయు లు, ఐదు మండలాల ఎన్ డి ఎ కూటమి నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో పోరాడుతున్న మహిళ

- రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్న గృహిణి పరిస్థితిని ఎమ్మెల్యే కు వివరించిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు
- ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా
- ప్రభుత్వం తరపున ఆర్థిక ,వైద్య సహాయం అందించేలా కృషి చేస్తా : ఎమ్మెల్యే బోండా ఉమా
- నాగవంశ బిడ్డకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలి
- ఆర్థికంగా సతమవుతున్న మన జాతి బిడ్డకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి
- పలు జిల్లాల్లో కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తా
- రెండు తెలుగు రాష్ట్రాల నాగవంశ సంక్షేమ సంఘం సభ్యులు , నాగవంశ కుటుంబీకులు స్పందించాలి



: చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం న్యూ ఆర్ ఆర్ పేటకు చెందిన అప్పురుబోతు లక్ష్మణ రావు భార్య అప్పురుబోతు రాజి జీవితం ఆసుపత్రిలో పోరాటంగా మారింది. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కుటుంబానికి అండగా నిలిచిన ఆమె, ఇప్పుడు రెండు కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. దీంతో ఆ కుటుంబ సభ్యులకు ప్రతీరోజు ఈ సమస్య ఆందోళనగా ,కన్నీటి గాథగా మారింది. గత ఏడాది నుండి మంగళూరు ఎయిమ్స్ హాస్పిటల్ లో వారానికి మూడు సార్లు డయాలసీసీ చికిత్స పొందుతుంది. ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబం చికిత్స చేయించుకునేందుకు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఆర్థికంగా కష్టాల్లో ఉండి అనారోగ్యంతో కష్టపడుతున్న ఆ కుటుంబ పరిస్థితి గురించి తెలిసిన ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర దృష్టికి తీసుకువచ్చారు. బాధితురాలి అనారోగ్య పరిస్థితి విన్న వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మానవతా దృక్పథంతో ముందుకువచ్చారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి ఈ కుటుంబ పరిస్థితిని తీసుకువెళ్లి అవసరమైన ఆర్థిక ,వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ,ఆందోళన చెందవద్దునని భరోసా కల్పించారు. క్లిష్ట పరిస్థితిల్లో ఉన్న ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మాటలు కొంత ఊరటనిచ్చాయి. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ నాగవంశ జాతికి చెందిన ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనకాపల్లి ,విశాఖపట్నం ,విజయనగరం , శ్రీకాకుళం ,మన్యం జిల్లాలలో కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి అనారోగ్యం బాధపడుతున్న మన జాతి సోదరి పరిస్థితిని వివరించి వారి వద్ద నుండి తన చికిత్స నిమిత్తం ఆర్థికంగా సహాయం అందేలా చర్యలు చేపడతానన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సోదరి ప్రాణాలను కాపాడేందుకు రాజి అక్క అయినటువంటి సిగనబందగ్రామ వాసి తన రెండు కిడ్నీల్లో ఒక కిడ్నీ ను ఇచ్చేందుకు ముందుకు వచ్చారని , ఇది ఎంతగానో అభినందించదగ్గ విషయం అని తెలిపారు. కన్న తల్లిదండ్రులనే వదిలి పెట్టే ఈ రోజుల్లో తన సోదరి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇదే విధంగా అందరం కలిసి కట్టుగా అనారోగ్యంతో బాధపడుతున్న మన జాతి బిడ్డ ప్రాణాలను కాపాడుదాం అని , రాష్ట్రంలో నలుమూలల ఉన్న వాళ్ల సహాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. టైలర్ గా పనిచేస్తూ అతి కష్టంగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు ఈ విషయం పై స్పందించాలని కోరారు. సహాయం చేయాలనుకునేవారు ఎస్.బి. ఐ అకౌంట్ నెంబర్ 62354719033 , ఐ.ఎఫ్.సి కోడ్ : చీ0020714 ,ఫోన్ పే నెంబర్ : 8686828279 , 9000429481 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## కంబదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల కొరత




**కంబదూరు, మే 5 (ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు నెలల నుండి డాక్టర్ కొరత ఉండటం వలన రోగులకు సరైన వైద్య పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అందుబాటులో ఉన్న సిబ్బంది పరిమితంగా ఉండటం వల్ల రోజువారి వైద్య సేవలు అందించడం వారికి కష్టంగా మారింది ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ డాక్టర్ ఆసియా, మక్కా వెళ్లడంతో ఈ సమస్య తలెత్తింది నూతిమడుగు డాక్టర్ అశోక్ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఒకరోజు ఇక్కడ రెండు రోజులు అక్కడ విధులు నిర్వహిస్తున్నారు కంబదూరు మండలం పెద్ద మండలం కావడం వలన రెండు వైపులా విధులు నిర్వహించాలంటే డాక్టర్ కు తలనొప్పిగా మారింది ఎక్కడికి వెళ్లకుండా స్థిరంగా విధులు నిర్వహించాలన్న సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం 104 సేవలు సహా వర్తిస్తాయి వైద్య సేవలు అందించడానికి కనీసం ఒక డాక్టర్ ఉండాలి అయితే గత రెండు నెలలుగా ఇక్కడ పరిస్థితిని మరింత క్లిష్టంగా మారింది ప్రస్తుతం ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో చికిత్స ఆలస్యం అవుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ల కొరత సమస్య కొనసాగుతుండగా ప్రభుత్వం ఇటీవల వైద్యుల నియామకాలు చేపట్టినప్పటికీ అన్ని కేంద్రాలకు పూర్తిస్థాయిలో సిబ్బంది చట్టం ఇంకా పూర్తి కాలేదని సమాచారం కావున కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ప్రత్యేక చొరవ తీసుకొని కంబదూరు పి హెచ్ సి కి వైద్యులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దార్ లక్ష్మీరాజు



**హొళగుంద, మే 5, ప్రజా జ్యోతి న్యూస్: –** మండల కేంద్రంలోని పలు రేషన్ షాపులను తహశీల్దార్ లక్ష్మీరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 1324003 మరియు 1324032లను సందర్శించిన తహశీల్దార్, అక్కడ స్టాక్ రిజిస్టర్లను, నిల్వ ఉన్న సరుకులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్డుదారులకు ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలో నాణ్యమైన బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను నిర్ణీత సమయంలోగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. తూకంలో తేడాలు వచ్చినా, పంపిణీలో అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రేషన్ షాపుల పనితీరుపై ప్రజలు సంతృప్తిగా ఉండాలని, ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డీలర్లకు సూచించారు.ఈ తనిఖీలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మెలియాపుట్టి మండలాల్లో పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ లి



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మే 05** మెలియాపుట్టి మండలం కొత్త మారేడు కోట గ్రామానికి చెందిన నందిగాం రమేష్ కావ్య దంపతుల కుమార్తె "సమన్వి" రజస్వల మహోత్సవంలో మరియు తమిరి తాతారావు ఒ పార్వతి దంపతుల కుమారుడు (ఖగేశ్వరరావు ఒ వందన) దంపతుల వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. పలు శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాతపట్నం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆయనతోపాటు ఆయా మండలాల నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ సమావేశం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్



**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి మే 5** మండల పరిధిలోని నంది పల్లెలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయం పైన శిక్షణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పిఎండిఎస్ వేసుకోవడం వల్ల పంటలకు మంచి దిగుబడి వస్తుందని ఈపిఎండిఎస్ 30 రకాల విత్తనాలను మిశ్రమం చేసుకొని భూమిలో చల్లిన 45 రోజులకు పంటను కలియదున్నితే మనం వేసుకునే ప్రధాన పంటకి మంచి పోషకాలు అందిస్తాయని అదేవిధంగా భూమిలో కూడా సారవంతం పెరుగుతుందని ఇలాంటి పద్ధతులు రైతులు పాటించకుండా రసాయన పురుగు మందులు వాడటం వల్ల భూమిలో పోషకాలు పూర్తిగా తగ్గుతున్నాయని చెరువులు కూడా నీటి శాతం తగ్గిపోతుందని బెంగుళూరు చెన్నై వంటి పట్టణాలలో త్రాగునీరు కూడా దొరకడం లేదని తెలుగంగ కాలువ ద్వారా చెన్నైకి మన ప్రభుత్వం త్రాగునీరు అందిస్తుందని రాబోయే కాలంలో తీవ్రంగా కరువును ఎదుర్కోబోతున్నామని అందువల్ల భూమిని అందరము కాపాడుకోవాలని తెలియజేశారు అలాగే నీరు లేనటువంటి వర్షాధార పొలాలలో విత్తనాలను ఫిల్టరైజేషన్ చేసి చల్లుకోటం మంచిదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జ్లు డి ఎం ఎం టి ఐ సి ఆర్ పి లు వి ఏ ఏ లు వి హెచ్ ఎ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మళ్లించాలి - ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మే 05 ( ప్రజా జ్యోతి )** రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండు రోజులు శిక్షణా తరగతుల్లో భాగంగా నీలాపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవగాహన కోసం రమాదేవి సాగుచేసిన ఏటీఎం మోడల్ ను పరిశీలించి మరియు ఘనజీవామృతం తయారు చేసే విధానము విత్తన గుళికలు చేసే విధానము అవగాహన కల్పించారు.వచ్చే ఖరీఫ్ సీజన్లో ఏలినో ప్రభావం వలన తక్కువ వర్షపాతం నమోదయ అవకాశం ఉన్నది.అందువలన రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక తయారు చేసుకొని రైతులకు అవగాహన కల్పించాలని, నీటి సంరక్షణ మరియు మెట్ట పంటలు రైతులతో సాగు చేయించాలని సిబ్బందికి అవగాహన కలిగించడమైనది.ఈ కార్యక్రమంలో ఏవో అమర్నాథ్ రెడ్డి,విస్తరణాధికారులు కాంతమ్మ,రామ్ చరణ్,రైతు సేవ కేంద్రం సిబ్బంది, పకృతి వ్యవసాయ సిబ్బంది చంద్రమ్మ,సురేష్,రమాదేవి పాల్గొన్నారు.

## చేబ్రోలు పట్టు పరిశ్రమ సముదాయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్:



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** చేబ్రోలు ఈబీసీ కాలనీ మిల్లుగరువు వద్ద ఉన్న పట్టు పరిశ్రమ శాఖ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. పట్టు గూళ్ళ నుంచి దారం వడకట్టే దశను, ప్రస్తుతం మార్కెట్లో రైతుల పొందుతున్న గిట్టుబాటు ధర, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, రైతులను అడిగి తెలుసుకున్నారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికి చేపట్టేసిన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వైభవంగా కొనసాగుతున్న అన్నపూర్ణేశ్వరి అసిరితల్లి ఉత్సవం

- అంజలి రథంపై ఘనంగా అమ్మవారి ఊరేగింపు
- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న ఎస్. ఐ సత్యన్నారాయణ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి ,గ్రామ ప్రజల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ అన్నపూర్ణేశ్వరి అసిరితల్లి పండుగ ఉత్సవాలు పొందూరు మండలం తండ్యాం గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నెలరోజుల పాటు గ్రామంలో ఈ పండుగలను వైభవంగా నిర్వహిస్తున్నారు. బోట్లపేట ,కిలారి పేట , గూనామ పేట ,శ్రీ రామ్ నగర్ కాలనీ లలో గ్రామ పెద్దల సహకారంతో ఈ పండుగ జరుగుతుంది. ఈ పండుగలో భాగంగా అమ్మవారిని అంజలి రాధామోయ మేళా తాళాల మధ్య ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో అమ్మవారిని దర్శిం చుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. బుధవారం చివరి రోజు కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ తన సిబ్బందితో ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు విజయనగరం ,శ్రీకాకుళం జిల్లాలకు చెందిన పోలీస్ సిబ్బందితో పెద్ద సంఖ్యలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్నివేళలా పర్యవేక్షిస్తారన్నారు.

## బాధితుల ఇంటివద్దకే వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ గారు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా పోరుమామిళ్ల మండలం, రంగసముద్రం పంచాయతీ పరిధిలోని కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన ఏలూరి సుభాషిణికి రూ. 23,920 విలువ గల చెక్కును, అలాగే రాజాసాహెబ్ పేట గ్రామానికి చెందిన పఠాన్ మహబూబ్ ఖాన్‌కు రూ. 25,000 విలువ గల చెక్కును మాజీ ఎమ్మెల్యే విజయమ్మ స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అందిస్తున్న ఈ ఆర్థిక సాయం కొండంత అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క బాధితుడికి ప్రభుత్వ సాయం త్వరితగతిన అందేలా మన కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే తమ లక్ష్యమని విజయమ్మ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, వెంగమాంబ స్కూల్ అధినేత పుల్లపునాయుడు, ఎంపిటిసి రమణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి, కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు సీతా వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్, సొసైటీ చైర్మన్ కల్లూరు కృష్ణారెడ్డి, రాసాయిపేట భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, రంగసముద్రం సుబ్బారావు గురప్ప స్వామి టెంపుల్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## జలహారతి పనులకు కార్యాచరణ.అధికారుల సమీక్ష సమావేశం.

**తేది.. 05/05/2026.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం జిల్లా కలెక్టర్ ఆదేశములు మేరకు ఈ రోజు పాతపట్నం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరములో జల ధార జల హారతి కార్యక్రమం పై ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు ఎన్ ఆర్. ఈ జి ఎస్. టెక్నికల్ అసిస్టెంట్ ల తొ సమావేశము ఏర్పాటు చేయుట జరిగినది ఏ ఈ ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారి, ఎం. పి. డీ వో ఇంచార్జి తహసీల్దార్ ఏ. ఈ. ఆర్ డబ్ల్యూ ఎస్, ఏ పి వో ఎన్ ఆర్. ఈ. జి ఎస్. ఏ ఈ హౌసింగ్, మండల హార్టికల్చర్ అధికారి సదరు సమావేశం లో పాల్గొని వారి వారి శాఖలకు సంబంధించి విషయాలు తెలియచేసారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతిపాదించిన పనులలో రెవిన్యూ సంబంధించిన సమస్య లు ఉంటే తన ద్రుష్టి కీ తీసుకురావాలి అని తెలియ చేసారు. ఎక్కువ ఫీడర్ ఛానల్ పనులు గుర్తించి పనులు ప్రతిపదించమని ఏ ఈ ఇరిగేషన్ వారు తెలియచేసియున్నారు. ఏపివో మాట్లాడుతూ పనుల ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలని తెలియచేసారు.

## గొల్లప్రోలు పదవి విరమణ సన్మాన కార్యక్రమం లో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు.



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు పట్టణ పి హెచ్ సి లో వైద్య ఆరోగ్య శాఖలో సుదీర్ఘంగా విశిష్ట సేవలు అందించిన కనుగుమట్ల లక్ష్మీ రమణ పదవి విరమణ కార్యక్రమానికి గొల్లప్రోలు టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు పాల్గొన్నారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ రమణ పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసి సాలువా కప్పి , ఘనంగా సన్మానించారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ లక్ష్మీ రమణ చేసిన సేవలు మరువలేవని , ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించిన నిరంతర సేవలను, కుటుంబ నియంత్రణ, వ్యాధి నిరోధక టీకాలు, మరియు ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో వారి కృషి నీ కొనియాడారు. అంకితభావంతో , నిజాయితీగా సేవలు అందించిన లక్ష్మీ రమణ కు అభినందనలు తెలియజేస్తూ. మీ పదవి విరమణ జీవితం సుఖ సంతోషాలతో , ఆరోగ్యంగా సాగాలని తెలియజేశారు. ఆరోగ్య శాఖలో మీరు వేసిన ముద్ర చిరస్మరణీయం అని ఆయన తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ పర్యటన



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** పదో తరగతి తప్పిన విద్యార్థులు మనోధైర్యంతో, పట్టుదలతో చదివి తిరిగి ఉత్తీర్ణత సాధించాలి.. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చేబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. వివిధ అంశాలను బోధిస్తున్న ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులు వెనుకపడడానికి గల కారణాలు, సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఉత్తీర్ణత కాలేకపోయినందుకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, మనోధైర్యంతో సప్లమెంటరీ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై పట్టుదలతో తిరిగి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు పదో తరగతి తప్పిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళిక ప్రకారం సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## సాగు యంత్రాలకు రైతులు 15 రోజుల్లోగా దరఖాస్తులు చేసికోండి

**--సహాయం కోసం ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం సంప్రదించండి**



**కాకినాడ జిల్లా మే 05(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వ్యవసాయ యాంత్రీకరణ పథకం (2025-26) కింద సాగు యంత్రాలు వ్యవ సాయ పరికరాల కోసం అర్హులైన రైతులు వచ్చే 15 రోజుల్లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సంబ ంధిత అధి కారులు విజ్ఞప్తి చేశారు. బుధవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు పేర్కొంటూ రైతులు ఫ్ట్రిజూం: //వంవవస.ఖజూ. స్త్రశీజ. ఱఅ/ఖీవీ/ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవ చ్చని తెలిపారు.అదనపు సమాచారం,సహాయం కోసం కాకినాడలోని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అధికారులు పేర్కొన్నారు.వివరాల కోసం 96666 22227 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయం తెలిపింది.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువు లోపల దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## ఎగ్ కార్ట్ లను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల మే 5 ప్రజాజ్యోతి** నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సివిఏపియు) కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సంయు క్తంగా నిర్వహించిన ఎగ్ కార్ట్ ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్వయం ఉపాధి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ 'ఎగ్ కార్ట్' లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లా డుతూ సామాన్య ప్రజలకు మరియు మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ ఎగ్ కార్డ్ ల ద్వారా లబ్ధిదారులు స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ చెన్నయ్య, మున్నా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## అకాల గాలివానలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.**



**రామాపురం మే 05 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో నిన్న సాయంత్రం సుమారు ఏడు గంటల సమయంలో వచ్చిన అకాల గాలివానల కారణంగా మామిడి తోటలకు తీవ్రనష్టం సంభవించింది. కాయలతో నిండిన మామిడి చెట్లనుంచి కాయలు భారీగా నేలపై రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి రామాపురం మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ పరిధిలోని మామిడి తోటలను పరిశీలించారు. గాలివానల కారణంగా తోటల్లో ఉన్న మామిడి కాయలు దాదాపుగా పూర్తిగా రాలిపోయినట్లు ఆయన పేర్కొన్నారు.నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని రంగారెడ్డి కోరారు. సంబంధిత హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు ప్రతి రైతు తోటలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నివేదికలను పైఅధికారులకు పంపించాలని సూచించారు. జిల్లాస్థాయి అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వానికి నివేదించాలన్నారు.అదేవిధంగా నష్టపోయిన రైతులకు సబ్సిడీలు, పంట బీమా (ఇన్సూరెన్స్) త్వరితగతిన మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రబీ సీజన్‌లో కోసిన వరి పంటకుసైతం ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు అవసరమైన ఎరువులు, మందులు సబ్సిడీపై అందించాలని తెలిపారు.ఈ పరిశీలనలో నష్టపోయిన రైతులు రమేష్ రెడ్డి, భగవాన్ రెడ్డి, పెద్దిరెడ్డి, భక్త కుమార్ స్థానికరైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రాక నిరాశతో అమెరికాలో యువకుడు ఆత్మహత్య... స్వగ్రామానికి చేరిన యువకుడి భౌతికకాయం.



**నంద్యాల:(సిరివెళ్ల )మే= 05ఎ ప్రజాజ్యోతి**

ఉద్యోగం రాలేదన్న ఆవేదనతో అమెరికాలో ఆత్మహత్యకు పాల్పడిన నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలంవీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఇరగన బోయిన చందు(26) మృతదేహం మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. దీంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఏఆర్ కానిస్టేబుల్ కుమారుడైన చందు ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాడు. చదువులు పూర్తిచేసుకుని అక్కడే ఉద్యోగం సాధించాలని ప్రయత్నిస్తున్న క్రమంలో నిరాశకు గురై పిస్టల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. చందు మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భూమా జగత్ విక్యాత్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మహిళల ఉజ్వల్ భవిష్యత్తుకు కిశోరి వికాసం - సూపర్ వైజర్ వరలక్ష్మి



**దువ్వూరు,మే 05 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-7లో రోజు కిషోరీ వికాసం, సమ్మర్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. సూపర్ వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ మే 1 నుండి జూన్ 10 వ తేదీ వరకు ప్రతి మంగళ మరియు శు క్రవారం రోజులలో మహిళా మరియు శిశు సంవృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తూమని తెలిపారు.11 నుండి 18 సంవత్సరాల కిశోర బాలబాలికలను గ్రూప్ లు గా చేసి వారికి ఆరోగ్య, విద్య, చట్టాలు, ఆర్థిక నిర్వహణ, వ్యాయామం, డ్రగ్స్ నియంత్రణ, స్మార్ట్ ఫోన్ వినియోగం,బాల్య వివాహాలు, కెరీర్ పై అవగాహన కల్పిస్తూనున్నమని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని వివరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు రూహ,అయేషా,ఆశా కార్యకర్తలు వెంకట లక్ష్మమ్మ,కిశోర బాలబాలికలు,తల్లులు పాల్గొన్నారు.

# రామ్ మల్లిక్ నాయుడు ప్రీమియర్ లీగ్ సీజన్-1 విజేతగా చీపురుపల్లి జట్టు

- నాయకుల మ్యాచ్‌లో మెరకముడిదాం ఘన విజయం
- 46 జట్లు , 20 రోజుల పోరాటం ,ముగిసిన క్రికెట్ పండుగ
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు , ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు





**చీపురుపల్లి , ప్రజాజ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, యువనాయకులు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు సొంత నిధులతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రామ్ మల్లిక్ నాయుడు ప్రీమియర్ లీగ్ (ఆర్.పి.ఎల్ ) సీజన్--1" క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం నాటి ఫైనల్ మ్యాచ్‌తో దిగ్విజయంగా ముగిసింది.గత 20 రోజులుగా (ఏప్రిల్ 15 నుండి) మొత్తం 46 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన ఈ క్రీడా సంగ్రామంలో చీపురుపల్లి జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది .ఈ ముగింపు వేడుకల సందర్భంగా మంగళవారం ఉదయం నాలుగు మండలాల నాయకుల మధ్య నిర్వహించిన ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ అందరినీ విశేషంగా అలరించింది. ఈ పోటీలో మెరకముడిదాం మండల నాయకుల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ఫైనల్ విజేతగా నిలిచింది.అనంతరం మధ్యాహ్నం జరిగిన ప్రధాన ఫైనల్ మ్యాచ్‌లో బొండపల్లి , చీపురుపల్లి జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన బొండపల్లి జట్టు 8 ఓవర్లలో 57 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో చీపురుపల్లి జట్టు కేవలం 5.3 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి 58 పరుగులు సాధించి ఘన విజయాన్ని నమోదు చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు , విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు రామ్ మల్లిక్ నాయుడు తీసుకున్న ఈ చొరవ అభినందనీయమని వారు కొనియాడారు. కూటమి ప్రభుత్వ హయాంలో యువతకు, క్రీడలకు పెద్దపీట వేస్తామని వారు స్పష్టం చేశారు.టోర్నమెంట్ విజేతగా నిలిచిన చీపురుపల్లి జట్టుకు రూ. 30,000 నగదుతో పాటు షీల్డ్, రన్నరప్‌గా నిలిచిన బొండపల్లి జట్టుకు రూ. 15,000 నగదు , షీల్డ్ అందజేశారు. అలాగే మూడు , నాల్గవ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ. 5,000 చొప్పున నగదు బహుమతులు షీల్డ్‌లను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొని సందడి చేశారు

## గొల్లప్రోలు పట్టణ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 550 మార్కులు పైగా సాధించిన 22వ మంది బాలికలకు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడుమామిడాల సూరిబాబు ఘనంగా సత్కరించారు.






**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో గొల్లప్రోలు పట్టణ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి 550 మార్కులు పైగా సాధించిన 22 మంది బాలికలకు సాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం స్కూల్ హెచ్ఎం సూర్య ప్రకాష్ రెడ్డి కు సత్కరించారు . ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాలకు దీటుగా మార్కులు సాధించడం చాలా ఆనందాయకం అని ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరీక్ష అని తన ప్రతిభకు తొలి పట్టా అని, విద్యార్థి జీవితంలో తొలి మధుర జ్ఞాపకమని ఏ విద్య ఫలితంలో నైనా ముగ్గురి శ్రమ దాగి ఉంటుందని (ఒకటి గురువు, విద్యార్థి, తల్లిదండ్రులు, సమిష్టి కృషి ప్రోత్సాహం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నత చదువులు చదివి సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాలుగా ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలని మామిడాల సూరిబాబు తెలిపారు. విద్య ద్వారా మాత్రమే మనిషి ఉన్నత స్థాయికి చేరుకోగల తారని, తల్లితండ్రుల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేసి సమాజం కీర్తించ ద గి న గొప్ప పౌరులుగా ఎదిగి తల్లితండ్రులకు అలాగే మన జిల్లాలకు, రాష్ట్రానికి అద్వారా దేశానికి గొప్ప పేరు ప్రాముఖ్యతలు తేవాలని మామిడాల సూరిబాబు ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా అభినందించారు. అంతేకాకుండా నేటితో మజ్జిగ పంపిణీ కార్యక్రమం 11 వ రోజు కొనసాగుతుంది . ప్రతి రోజు ప్రయాణికులకు, ప్రజలకు, కూలి పనులు వెళ్లేవారికి అందరికీ మజ్జిగ పంపిణీ జనసేన పార్టీ నాయకులు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గొల్లప్రోలు టౌన్ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు, బలిరెడ్డి గంగ బాబు, బసా చిట్టిబాబు, పేకేటి సుబ్రహ్మణ్యం , మొగలి రాజా, దండు వీరబాబు, మొగలి వీరబాబు, అక్కిరెడ్డి శ్రీను, తలారి కామరాజు, బెల్లి రెడ్డి నాని, గరిపాటి గణేష్, వినుకొండ అమ్మాజీ, మేడిశెట్టి నాగమణి, అరిపి శ్రీను, గండే కిరణ్, జనసేన నాయకులు , కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# ఏపీలో కొనసాగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం

**మాజీ ఎమ్మెల్యేరెడ్డిశాంతి.**

**తేది. 05/05/2026.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల సంక్షేమం గాలికి వదిలేసి, కేవలం 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తోందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. టీడీపీ పాలనలో సామాన్యుడికి భద్రత కరువైంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాని ప్రభుత్వం, వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలను భౌతికంగా వేధించడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుంది. అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సీపీ నేత పి. దశరథ రామి రెడ్డి పై జరిగిన దాడి అత్యంత హేయమైన చర్య. ఇలాంటి దాడులు ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక చీకటి అధ్యాయం. రాష్ట్రంలో పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి, పాలకుల కక్షసాధింపు చర్యలకు వత్తాసు పలుకుతున్నారు. రాయచోటి ఘటన రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతలా క్షీణించాయో చెప్పడానికి నిదర్శనం. ప్రాణహాని ఉందని దశరథరామిరెడ్డి ముందే పోలీసులకు సీఐమరియు డిఎస్పిఫిర్యాదు చేసినా, ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు అక్కడే ఉన్నా అడ్డుకోకుండా ప్రేక్షకపాత్ర వహించారు. స్పష్టమైన వీడియో ఆధారాలు ఉన్నప్పటికీ నిందితులపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడంలో పోలీసులు వెనకాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసులు తమ బాధ్యతను మరిచి కేవలం సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టడానికే పరిమితమయ్యారన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వైఎస్ఆర్సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసి రాజకీయంగా అణచివేయాలని చూడటం పాలకుల అవివేకం. ఇలాంటి దాడులకు మా కార్యకర్తలు భయపడరు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో గడప గడపకు అందిన సంక్షేమ పథకాలు నేడు




ఎందుకు నిలిచిపోయాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ప్రజలకు మేలు చేసే ఆలోచన పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేస్తూ కాలయాపన చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దశరథ రామి రెడ్డి పై దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో కొనసాగుతున్న ఈ అరాచక పాలనకు స్వస్తి పలకాలన్నారు.

## గొల్లప్రోలు డంపింగ్ యార్డ్ రంగప్ప చెరువు పరిశీలించినకాకినాడ జిల్లా కలెక్టర్.

-గొల్లప్రోలు అభివృద్ధి బాటలు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి )** పిఠాపురం నియోజకవర్గ గొల్లప్రోలు పిఠాపురం ఎంఎల్ఏ ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం మా అధినాయకులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి లో పరుగులు పెడుతుందిని అందులో భాగంగా మంగళవారం గొల్లప్రోలు టౌన్ లో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ మరియు పబ్లిక్ హెల్త్ డి ఈ ఎం ర్ ఓ కమిషనర్ ఏ ఈ ఎమ్మార్వో రాజ్ కుమార్, డంపింగ్ యార్డ్ సైట్ స్థల పరిశీలన అలానే రంగప్ప చెరురు పరిశీలించారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గొల్లప్రోలు టౌన్ ఇంచార్జి మామిడాల సూరిబాబు బలిరెడ్డి గంగబాబు బస్సా చిట్టిబా బునెమల రమేష్ జనసేన నాయకులు ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యార్థులకు ప్రతిభా అవార్డులు




**కుకునూరు,ప్రజా జ్యోతి,మే 5 :** మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు కుకునూరు,వెలేరులో చదువుతున్న విద్యార్థులకు కలెక్టర్ వెట్రి సెల్వి,జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ చేతుల మీదగా ప్రతిభ అవార్డులు అందజేశారు.ఈ విద్యా సంవత్సరం 2026లో పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రగతిని కనబరిచిన విద్యార్థులు కేజీబీ కుక్కునూరు పాఠశాల విద్యార్థిని జెర్సీ,వేలేరు పాఠశాల విద్యార్థిని సంతోషిత లకు ప్రతిభ అవార్డు మెమొంటో అందజేశారు.ఏజెన్సీలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి ప్రగతిని చూపించి మంచి మార్కులు సాధించారని కలెక్టర్ వెట్రి సెల్వి విద్యార్థులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు,కుకునూరు మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారులు సుశీల, రాఘవమ్మ, విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి.

**పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ నరసింహులు.**

**తేది. 05/05/2026**




**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** పశుసంవర్ధక శాఖలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రకారం ప్రతీ సిబ్బంది తమకు నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి చేరుకోవాలని టెక్కలి డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ సి. హెచ్ నరసింహులు ఆదేశించారు. స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం ఆయన పాతపట్నం మెలియాపుట్టి మండలాల పశు వైద్య అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ నరసింహులు ప్రతి గ్రామంలోనూ టీకాలు క్రమం తప్పకుండా వేయాలి, సెక్స్ సోర్టెడ్ సెమెన్ పట్ల పాడి రైతులకు అవగాహన కల్పించడం అత్యవసరమని ఆయన సూచించారు. గత సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేసినందుకు సిబ్బందిని అభినందించారు. ఈ సమీక్ష సమావేశంలో పాతపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటరమణ, పశు వైద్యాధికారులు డాక్టర్ పారసల్లి అనిల్, డాక్టర్ మౌనిక, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు శుభకర్యాలలో పాల్గున్న ఎమ్మెల్యే ఎంజి ఆర్.

**తేది. 05/05/2026.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :** యం. నరేష్.పాతపట్నం, మెలియాపుట్టి మండలాల్లో పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన గేదెల బాలకృష్ణ జగదీశ్వరి, దంపతుల కుమార్తె "నిత్య" రజస్వల మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. పాతపట్నం మండలం పెద్దసీది గ్రామానికి చెందిన రాయి సంగమేశ్వర రావు అప్పలనర్సమ్మ దంపతుల కుమార్తె సంతోషి ఐ రాజేష్ కుమార్తె నూతన దంపతుల వివాహ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది మెలియాపుట్టి మండలం కొత్త మారేడు కోట గ్రామానికి చెందిన నందిగాం రమేష్ ఐ కావ్య దంపతుల కుమార్తె "సమన్వి" రజస్వల మహోత్సవంలో మరియు తమిరి తాతారావు ఐ పార్వతి దంపతుల కుమారుడు ఖగేశ్వరరావు ఐ వందన దంపతుల వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. పలు శుభకార్యాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాతపట్న...

# 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి నిస్వార్ధంగా సేవలందించిన నాయకులు కొంకుల రాంబాబు

బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (ప్రజా జ్యోతి) రాజకీయాలలోకి వచ్చే నాయకులను ఒకసారి పరిశీలిస్తే కొంతమంది వారి యొక్క ఆస్తులు కాపాడుకోవడానికి లేక పెంచుకోవటాన్నీ మనం చూస్తూనే ఉన్నాం. వారి యొక్క ఆశలకు హద్దులు ఉండవు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి జంపింగ్ చేసేవారు కూడా లేకపోలేదు. ఈ దిశలో ఆయా పార్టీలు గెలిచిన ఓడిన పార్టీలను నమ్ముకున్న వారు చాలా అరుదు. మూడు దశాబ్దాల కాలంగా స్వలాభం కోసం చూడకుండా పదవి ఉన్నా లేకున్నా పార్టీ కష్ట కాలంలో సైతం పార్టీ విజయం కోసమే పాటుపడి నమ్ముకున్న కార్యకర్తలను చెదిరిపోకుండా నేటికీ పార్టీ అజెండా ఏ ఊపిరిగా టిడిపి జెండా మోస్తూ సేవలు అందిస్తున్న నాయకులు కడప జిల్లా బద్వేలుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబు. 1976 వ సంవత్సరం ఆగస్టు 13వ తేదీన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు రాంబాబు. విద్యార్థి దశ నుండే వారి సమస్యలను పరిష్కరిస్తూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నారు. రాంబాబుకి స్వర్గీయ నందమూరి తారక రామారావు అంటే ఆరాధ్య దైవం. సినీ చిత్ర రంగంలో హీరో బాలకృష్ణ వీరాభిమాని. విద్యార్థి దశలోనే బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఆ సంఘం ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాజకీయ రంగ ప్రవేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరి అప్పటి మంత్రి స్వర్గీయ బిజివేముల వీరారెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితీష్ రెడ్డికి అండదండలుగా ఉంటూ ఇక్కడ పార్టీ కోసం ఎనలేని కృషి చేశాడు. ఆయన తన బలిజ సామాజిక వర్గానికే కాక అన్ని వర్గాల వారితో సమన్వయం చేసుకొని మంచి లీడర్ గాగుర్తింపు తెచ్చుకున్నారు. అనేక వ్యాపారాలు స్థాపించి ఆర్థికంగా స్థిరపడ్డారు. పార్టీ సేవలో 1999లో బద్వేల్ మండల తెలుగు యువత అధ్యక్షుడిగా బద్వేల్ బాలుర పాఠశాల విద్యా కమిటీ సభ్యుడిగా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా బద్వేల్ టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులుగా పలు బాధ్యతలు చేపట్టారు. 2004లో శాసనసభ ఎన్నికలకు సంబంధించి మొట్ట మొదటి సారిగా బద్వేల్ మెయిన్ బజార్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం స్థాపించిన ఘనత రాంబాబు ది. ఆ ఎన్నికలకు మున్సిపాలిటీ బాధ్యతలు ఆయన చేపట్టారు. 2006 మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి అన్ని వార్డుల గెలుపు పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. గుంటూరులో జరిగిన రైతు గర్జన యువ గర్జనకు భారీ జన సమీకరణతో ఆయన పాల్గొన్నారు. 2009లో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి లక్కినేని చెన్నయ్య గెలుపు కోసం నియోజకవర్గ స్థాయిలో ముమ్మరంగా పర్యటించారు. అదే సంవత్సరం ప్రత్యేక తెలంగాణ ప్రకటనకు నిరసనగా రాయలసీమ టిడిపి నాయకులతో కలిసి బస్సు యాత్రను విజయవంతం చేశారు. 2011 మున్సిపాలిటీ పరిధిలోని మేజర్ పంచాయతీ అయినా అనంతరాజుపురం ఉప ఎన్నికల బాధ్యతలు, 2012 ఎన్నికలకు సంబంధించి నెల్లూరు జిల్లా మేజర్ పంచాయతీ దామరమడుగు ఎన్నికల బాధ్యతలు నిర్వహించారు. 2014 శాసనసభ ఎన్నికలకు నారా లోకేష్ చేపట్టిన యువ ప్రభంజనం పర్యటనను స్థానిక నాయకులతో కలిసి విజయవంతం చేశారు. 2014 బద్వేల్ మండల పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ జడ్పిటిసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి, 2014 మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీ సమన్వయ కమిటీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించి అన్ని వార్డులను గెలిపించుకొని మునిసిపాలిటీ నీ కైవసం చేసుకున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన వస్తున్న మీకోసం, రైతు పోరు, ఇంటింటికి టిడిపి, రా కదలిరా వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా బద్వేలలో ధర్నాలు ర్యాలీలు వంటి పలు నిరసన కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించారు. ఇలా రాజకీయ రంగంలో ఎదుగుతూ సామాజిక సేవా వ్యాపార రంగంలో ఒక్కొక్క మెట్టు అధిగమించాడు డాక్టర్ కొంకుల రాంబాబు. పట్టణములో మంచి పట్టు కలిగిన రాజకీయ ప్రత్యర్థి తన సామాజిక వర్గానికి చెందిన నాటి కాంగ్రెస్ నేటి వైఎస్సార్ సీపీకి చెందిన నాయకుడికి ప్రత్యామ్నాయంగా టిడిపి తరపున నిలిచి రాజకీయ రంగంలో తగిన గుర్తింపు పొందారు. ప్రజా క్షేత్రంలో అనేక కార్యక్రమాల ద్వారా ముందుంటారు రాంబాబు ఆయన చేసిన సేవలను గుర్తించి 2024 లో హైదరాబాద్ కు చెందిన మనం ఫౌండేషన్ సంస్థ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. 2014లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాంబాబును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పరామర్శించారు. అనంతరం బద్వేల్ లో జరిగిన బహిరంగ సభలో రాంబాబుకి పార్టీ పరంగా సముచిత స్థానం కల్పిస్తానని బహిరంగంగా తెలియజేశారు. తమ నాయకుడు రాంబాబుకి నామినేటెడ్ పదవి ఇవ్వటం ద్వారా పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ రాష్ట్ర మరియు జిల్లా నేతల దృష్టిలో రాజకీయ రంగంలో ఆయన తగిన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలా ప్రజలతో పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న రాంబాబును అధిష్టానం గుర్తించి మరెన్నో పదవులతో ప్రజా సేవలో భాగస్వాములను చేస్తుందని ఆశిద్దాం.







## బీచ్ టూరిజం సందడి... యాత్రికులకు పోలీసుల భద్రతా సూచనలు

**బాపట్ల మే 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వేసవి సెలవుల సందర్భంగా బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాలకు భారీగా చేరుతున్న యాత్రికులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సూచించారు. బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాలైన సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం బీచ్‌లకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ పలు కీలక సూచనలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. సముద్రంలో సూచించిన లోతు దాటి లోపలికి వెళ్లరాదని, హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా గమనించాలని సూచించారు. చిన్నారులను ఎప్పుడూ పెద్దల పర్యవేక్షణలో ఉంచాలని, ఒంటరిగా సముద్రంలోకి వెళ్లనివ్వకూడదని హెచ్చరించారు. అలల ప్రభావం ఒక్కసారిగా మారే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నారులు బీచ్ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన ఎస్పీ, ఎక్కువసేపు ఎండలో తిరగకుండా తగినంత నీరు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించిన ఎస్పీ, బీచ్ ప్రాంతాల్లో మద్యం సేవించడం, ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం, అసభ్యకర ప్రవర్తనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యాత్రికుల భద్రత కోసం సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన పోలీస్ పందోబస్తు ఏర్పాటు చేసి, డ్రోన్‌ల ద్వారా నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమీప పోలీసులను సంప్రదించాలనీ లేదా 112 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరిస్తేనే ప్రమాదాలను నివారించగలమని, జాగ్రత్తలు పాటిస్తూ సముద్ర తీర సౌందర్యాన్ని ఆస్వాదించి సురక్షితంగా తిరిగి వెళ్లాలని ఎస్పీ కోరారు.



## సిరిపురం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి గుడి దగ్గర శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ,పాతపట్నం నియోజకవర్గ బి ఎ ఎల్ ఎ 1 ఇంచార్జ్ సిరిపురం త్రివేణి చలివేంద్రాన్ని ప్రారంభించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు, స్థానిక ప్రజలు దాహార్తిని తీర్చుకునే విధంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు మా లక్ష్యమని, భవిష్యత్ లో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పాతపట్నం మండల అధ్యక్షుడు పడాల షణ్ముఖరావు,జిల్లా అధికార ప్రతినిధి బైపల్లి పరమేష్,మండల ప్రధాన కార్యదర్శి బడియాల బాబురావు ,అనుమంచిపల్లి దుర్గాప్రసాద్, చంద్రయ్య, వెంకటకృష్ణ, కార్యకర్తలు పాల్గున్నారు.

# దుగ్గనపల్లి వద్ద 33కెవి స్తంభం కూలి విద్యుత్ అంతరాయం





రాత్రివేళల్లోనే స్తంభం ఎత్తిన విద్యుత్ సిబ్బంది
కరెంట్ ఎప్పుడు వస్తుందో అనిశ్చితి -- గ్రామస్తుల్లో ఆందోళన
తీవ్ర శ్రమతో మరమ్మత్తులు కొనసాగిస్తున్న అధికారులు
విద్యుత్ పునరుద్ధరణపై స్పష్టత లేదు.

**మే 5 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** దుగ్గనపల్లి వద్ద 33కెవి విద్యుత్ స్తంభం పడిపోవడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే స్పందించి, రాత్రి వేళల్లోనే తీవ్రంగా శ్రమించి స్తంభాన్ని తిరిగి ఎత్తి మరమ్మత్తులు చేపట్టారు. అయితే, విద్యుత్ సరఫరా ఈరోజు రాత్రికే పునరుద్ధరించబడుతుందో లేదో స్పష్టత లేకపోవడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. అధికారులు మరమ్మత్తు పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుపై హర్షం

**బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి విజయం**

**కూటమి నాయకుల విజయోత్సవాలు**




**పోడూరు, మే 5 (ప్రజాజ్యోతి) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో జరిగిన ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయకేతనం ఎగరవేయడంతో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు హర్షద్వానాలు చేశారు. సోమవారం వెలువడిన ఎన్నికల ఫ లితాలలో బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి మూడు రాష్ట్రాలలో బిజెపి కైవసం చేసుకున్న సందర్భముగా భారతీయ జనతా పార్టీ పోడూరు సెంటర్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి కేక్ కటింగ్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు జవ్వాది వీర రాఘవులు, నిల్లా కోట మల్లేశ్వరరావు, రుద్రరాజు సురేష్ వర్మ, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, టిడిపి నాయకులు చిలుకూరి ప్రసాద్, గ్రామ మాజీ ఉపాధ్యక్షుడు శీలబోయిన జయ రామకృష్ణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, జనసేన గ్రామ అధ్యక్షుడు బొక్క గణపతి, జనసేన మండల ఉపాధ్యక్షుడు తోలేటి వేణు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లిలో డ్రగ్స్ అవగాహనపై జిల్లా స్థాయి కార్యక్రమం







**డ్రగ్స్‌ను అరికట్టాలి అంటే సమాచారం ఇవ్వడం మన బాధ్యత**

**అన్నమయ్య జిల్లా మే 05 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా,మదనపల్లిలో డిడబ్ల్యు డ సి డబ్ల్యూడ ఈఓ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిరోధం మరియు అవగాహనపై జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఈగల్ సెల్ ప్రతినిధులు పాల్గొని, హాజరైన అధికారులకు మరియు సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుం బం మరియు సమాజంపై కలిగే తీవ్రమైన అనర్థాలను వివరించి, ముఖ్యంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్డీపీఎస్ చట్టం ( ఎన్ డి పి ఎస్ యాక్ట్ లి) కింద డ్రగ్స్ వినియోగం, నిల్వ మరియు రవాణాపై ఉన్న కఠిన శిక్షలను వివరించడంతో పాటు, నార్కోటిక్ డ్రగ్స్ మరియు నార్కో టెర్రరిజం వంటి నేరాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే ప్రజలు సమాచారం అందించాలని సూచించారు. ఇందుకోసం లిఈగల్ టోల్ ఫ్రీ నంబర్: 1972 మరియు అన్నమయ్య జిల్లా వాట్సాప్ నెంబర్ నంబర్: 8688830014 ను వినియోగించుకోవాలని తెలిపారు.అలాగే, ఈగల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్ గురించి వివరించి, డ్రగ్స్ అవగాహన సమాచారాన్ని విస్తృతంగా ప్రజలకు చేరవేయడానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న వారందరితోసబ్స్క్రైబ్, లైక్, షేర్, కామెంట్ చేయించాలని ప్రోత్సహించారు.డ్రగ్స్‌పై అవగాహన కలిగి, సమాచారం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత -- ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నియంత్రణ సాధ్యం" అని ఈగల్ సెల్ సిబ్బంది తెలిపారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలులి






**రాయచోటి మే 05 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం, మంగళవారం రోజులలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థులు మొబైల్ మరియు కంప్యూటర్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా దృష్టిలోపాలను 50 శాతం వరకు నివారించవచ్చని తెలిపారు. అలాగే, దృష్టి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలని సూచించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. రాజేష్ మాట్లాడుతూ, మనిషి జీవితంలో కళ్ల ప్రాముఖ్యత ఎంతో గొప్పదని, కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రయాణ సమయంలో హెల్మెట్, కళ్లజోడు ఉపయోగించడం, ఆహారంలో ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అలాగే నేత్రదానంపై అవగాహన పెంచి అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. ఈ కంటి వైద్య శిబిరంలో సుమారు 172 మంది విద్యార్థిని, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ ఐ యూ కే ఎస్ జాతీయ మహా సభలను జయప్రదం చేయండి




**వేలేరుపాడు : 05 మే వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఇల్లందులో ఈనెల 11.12.13. తేదీలలో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం సోందే గొల్లగూడెం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కరపత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ 11వ తేదీ సాయంత్రం ర్యాలీ జరుగుతుందని ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతుందని,ఈ సభకు ఆల్ ఇండియా రైతు సంఘం కార్యదర్శి కేచ్చల రంగారెడ్డి అధ్యక్షులుగా,ముఖ్య వక్తగా ఏఐ యూకేఎస్ ఆల్ ఇండియా నాయకులు ప్రతీప్ సింగ్ ఠాగూర్,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఏఐయుకేఎస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ న్యూఢిల్లీ విమల్ త్రివేది, ఏ యూకేఎస్ అస్సాం రాష్ట్ర కన్వీనర్ కృష్ణ గగోయ్ డిహెచ్ పుజార్ యు కె జాతీయ నాయకులు కర్ణాటక ఎస్కే గౌస్ ఆంధ్రప్రదేశ్. ప్రారంభ ఉపన్యాసకులుగా వడ్డే సుభనాద్రిశ్వరావు,రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొంటారని. మహాసభలలో రైతాంగానికి గిట్టుబాటు ధర స్వామినాథన్ కమిషన అమలు చేయాలని నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని. రైతాంగానికి ఎరువులు విత్తనాలు సకాలంలో అందించాలని దేశంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కర్తవ్యాలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దుర్గయ్య సోందే చిరంజీవి,లంకపల్లి శివ,కుంజా రాజబాబు,సోందే జోగయ్య,ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ ఎంప్లాయిస్ సొసైటీ మహిళా అధ్యక్షురాలు డివిటి పద్మ యాదవ్ ను ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు





**రాయచోటి మే 05 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ సోదర సోదరీమణులు మరియు యాదవ సంఘం సోదర సోదరీమణులు అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ ఎంప్లాయిస్ సొసైటీ మహిళా అధ్యక్షురాలుగా ఎంపికైన సందర్భంగా ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ సందర్భంగా డివిటి పద్మ యాదవ్ గారు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సొసైటీ ఫౌండర్ ఉ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి వెంకటేశ్వర్లు యాదవ్ గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె రమేష్ యాదవ్ గారికి , రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జి పుల్లయ్య యాదవ్ గారికి అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా ధన్య వాదాలు తెలిపారు. తనపై ఉంచినటువంటి ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ యాదవ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సమాజానికి ఇతర ప్రతి సమస్యకు ధైర్యంగా ఎదురొడ్డి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు , అలాగే ఈరోజు కార్యక్రమానికి ఇచ్చేసినటువంటి యాదవ కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ అధికారులు ఇబ్బంది ఎదుతున్న అర్జీదారుడు



గుంతకల్లు మే 5 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ అధికారులను ఇబ్బంది పెడుతున్న సుంకన్న వివరాల్లోకి వెళితే గత 15 సంవత్సరాలుగా రెవెన్యూ సదస్సుల్లో ను, గ్రీవెన్స్ లోను పి జె ఆర్ ఎస్ ప్రభుత్వ కార్యాలయాలలో ఫిర్యాదు చేస్తూ ప్రభుత్వ అధికారులను ఇబ్బంది పెడుతూ పదే పదే అధికారులను ఇబ్బందికి గురి చేస్తున్నట్లు తాసిల్దార్ ఎస్ రమాదేవి మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగసముద్రం గ్రామంలోని సర్వేనెంబర్ 55, 56,111,112, వీటికి సంబంధించినటువంటి పొలాలు తమ ముత్తాతలకు ఉన్నాయంటూ ఆయన పలుసార్లు పి జె ఆర్ ఎస్ కార్యక్రమాలతో పాటుగా హైకోర్టును కూడా ఆశ్రయించారన్నారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు గతంలో ఉన్నటువంటి తాసిల్దారులు ఆయా భూములను పరిశీలించి ఫిర్యాదుదారు ఇచ్చినటువంటి సమాచారంలో ఎటువంటి నిర్ధారణ సాక్షాలు లేకపోవడంతో ఈ కేసును కొట్టివేశారు. ఇదే విషయం హైకోర్టు కూడా రికార్డు పంపించారు. అయితే ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత తాసిల్దార్ ఎస్ రమాదేవి తెలిపిన వివరాల మేరకు జోగన్న కుమారుడు మల్లయ్య, మల్లయ్య కుమారుడు చిన్న మల్లయ్య, చిన్న మల్లయ్య అన్నదమ్ముడు, కొండ వీరి సంతానమైనటువంటి కదిరప్ప కూతురు ధనలక్ష్మి ధనలక్ష్మి కుమారుడు సుంకన్న పిజిఆర్ఎస్ పలుసార్లు అర్జీ ఇవ్వడంతో స్వయంగా తాసిల్దార్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఇరుపక్షాల ఉన్నటువంటి ఆధారాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ విచారణలో ఫిర్యాదుదారునికి ఎటువంటి ఆధారాలు లేకపోగా కదిరప్ప లక్ష్మీదేవి ఇరవై ఒక్క ఎకరా అమ్మకాలు జరపారని, మిగిలిన భూమి వారి పూర్వీకులకు సంబంధించిన బంధువులు అమ్మి చూపారని ఆమె తెలిపారు. అయినా స్థానికంగా స్వ అనుభవంలో ఉన్నటువంటి భూమిలో ఎవరైతే ఉన్నారో వారందరికీ నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. వారందరినీ కూడా ఈనెల 12వ తేదీ తమ దగ్గర ఉన్నటువంటి సాక్షా ఆధారాలను తీసుకొని రావాలంటూ నోటీసులు జారీ చేశారు. ఈ విచారణలో ఎవరైతే హక్కుదారులు ఉంటారో వారికి నిర్ణీతమైనటువంటి చట్టం ప్రకారం భూ హక్కు కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నారాయణస్వామి విఆర్వోలు పాల్గొన్నారు.

## పనివేళల్లో శ్రామికులు జాగ్రత్తలు తీసుకోవాలి : డా. శ్రీ వాసవి

ఉపాధి హామీ శ్రామికులకు ఓ ఆర్ స్ పాకెట్లు పంపిణీ



**పోదూరు (ప్రజాజ్యోతి), మే 5న్యూస్:** ప్రస్తుతం వేసవి ఎండ తీవ్రతల దృష్ట్యా పనివేళల్లో శ్రామికులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని పోదూరు పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ శ్రీ వాసవి సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసే కార్మికులు కు ఓ ఆర్ ఎస్ పాకెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ ఆర్ ఎస్ వినియోగం ద్వారా వడదెబ్బ బారినపడకుండా ఉండవచ్చు అన్నారు.ప్రత్యక్ష సూర్యకాంతి మరియు వేడి గాలుల బారిన పనిచేసే కార్మికులు తప్పనిసరిగా వీలైనప్పుడు తగినంత నీరు తీసుకోవాలని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ఎస్ శ్రీ వాసవి తెలిపారు పోదూరు మండల పరిషత అభివృద్ధి అధికారి బిఎస్ఎన్ఎ మంగ కుమారి సూచనలు మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసే కార్మికులు కు అవసరమయ్యే ఓ ఆర్ ఎస్ పాకెట్ లు ఉపాధి హామీ ఏపీవో బాబూరావు కు అందచేసి వడదెబ్బ బారినపడకుండా తగు సూచనలు చేసారు సన్నని వదులు గాలి తగిలే విధం గా వస్త్రాలు ధరించడం తలను కప్పుకోవడం పనిచేసే సమయం లో బూట్లు లేదా చెప్పులు ధరించడం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కేబి కేఎస్ రమేష్ రెడ్డి , ఆరోగ్య విస్తరణ అధికారి జె. సత్యనారాయణ, పీహెచ్ ఎస్ మీరమ్మ, హెచ్ వి సిహెచ్. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే వేగం పెంచాలి: కలెక్టర్ వినోద్ కుమార్




**బాపట్ల మే 05 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ మండల రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన వీక్షణ సమావేశంలో రైల్వే ప్రాజెక్టులు, 22ఏ కేసులు, రీ సర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, భూమి వివరాలను నిర్దేశిత గూగుల్ స్ప్రెడ్ షీట్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అనుమతులు వచ్చిన పనులను వెంటనే ప్రారంభించాలి, మిగిలిన వాటికి నివేదికలు సిద్ధం చేసి అనుమతులు పొందాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో చలివేంద్రాలు, తాటాకు పందిళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకొని యూరియా, డిఏపీ ఎరువులు ప్రక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాపై ప్రతిరోజు పర్యవేక్షణ ఉండాలని ఎమ్మార్వోలకు ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించి, వాటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని చెప్పారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని సూచించారు. కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శించకుండా తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. 22ఏ కింద వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిస్తూ, ఇప్పటివరకు 16 సమావేశాలు నిర్వహించి 666 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. రీ సర్వేకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, రైల్వే శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. లక్ష్మీనారాయణ, రేపల్లె, బాపట్ల ఆర్డీవోలు శ్రీదేవి, పి. గ్లోరియా, మండల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, ఆర్ అండ్ బి ఏఈలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు




**లక్కిరెడ్డిపల్లి, మే 05 ప్రజా జ్యోతి** పశ్చిమ బెంగాల్ , అస్సాం పాండు చెర్రీ, బిజెపి ఘనవిజయం సాధించిన శుభ సందర్భంగా అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మూడు రోడ్ల కూడలి నందు కేక్ కట్ చేసి సీనియర్ నాయకుడు బిజెపికృష్ణయ్య, .ఆంజనేయులు ఆధ్వర్యంలో కూటమి నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకుని నరేంద్ర మోడీజీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి, పసుపులేటి ఆంజనేయులు, గురుస్వామి రమణయ్య. ముసల్ రెడ్డి వేదమూర్తి రెడ్డి టిడిపి నాయకులు. ముద్దుల రామచంద్రయ్య టిడిపి నాయకులు. టైలర్ బుజ్జి బిజెపి నాయకులు. పేపర్ రామసుబ్బయ్య బిజెపి నాయకులు. రఘునాథ. కేశవులు బిజెపి నాయకులు. రామకృష్ణటిడిపి నాయకులు. యనమల విశ్వనాథ్ టిడిపి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై అసత్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నాయకుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామి రెడ్డి భార్య

**విజయమ్మ పై మండిపడ్డ రాయచోటి టిడిపి నేతలు బోనమల ఖాదర్ భాష, గాజుల ఖాదర్ బాష, విశ్వనాథ నాయక్, మాజీ కౌన్సిలర్లు మిట్టా సంజీవ రెడ్డి, కొలిమి హారున్ భాష లు**

**రాయచోటి మే 05 ప్రజా జ్యోతి** శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో అవినీతికి పాల్పడిన మీరు కూడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై అసత్య ఆరోపణలు వస్తారావైసీపీ ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని పేద బడుగు, బలహీన వర్గాల భూములను ఆక్రమించింది మీరు కాదా విక్రయించిన స్థలాన్ని ఆదినారాయణ రెడ్డి కి అప్పజెప్పకుండా వారి కుటుంబ సభ్యులను అనేక ఇబ్బందులు పెట్టింది వాస్తవం కాదామీ మధ్య జరుగుతున్న స్థల వివాదానికి మా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి, వారి కుటుంబ సభ్యులకు ఏమైనా సంబంధం ఉందామీ రాజకీయ స్వలాభం, భవిష్యత్తులో రాజకీయ మనుగడ కోసమే మా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల పై అసత్య ఆరోపణలు చేయడం తగదు.వైసీపీ ప్రభుత్వంలో టిడిపి నేతల పై అక్రమ కేసులు బనాయించిన నీచ సంస్కృతి మీదిమీకు రాజకీయ బిక్ష పెట్టింది మండిపల్లి కుటుంబం అని మర్చిపోయారా మీ రాజకీయ లబ్ధి కోసం రాజకీయ బిక్ష పెట్టిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం పైనే అసత్య, అనుచిత వ్యాఖ్యలు చేస్తారారాయచోటిలో ఏదో జరిగిందంటూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించడం మీకు తగదు సాక్షి ఛానల్, సాక్షి పేపర్, సోషల్ మీడియాలో పని గట్టుకొని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరం వైసిపి ప్రభుత్వ హయాంలో ఆదినారాయణ రెడ్డి కి మీకు జరిగిన స్థల వివాదంలో మీ పైనే రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు కావడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే మీరు అవినీతి పరులు కాబట్టే అప్పటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లు దూరం పెట్టిన మాట వాస్తవం కదా?కూటమి ప్రభుత్వం పాలనలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారు.ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి కూడా కేవలం ఎటువంటి కక్ష సాధింపులకు తాగు లేకుండా కేవలం సంక్షేమ, అభివృద్ధి పైనే దృష్టి పెట్టిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి పై దుష్ప్రచారం చేయడం హేయమైన చర్య.మా ప్రభుత్వం వస్తే రప్ప రప్ప అంటూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడంతగదు.మాట్లాడేటప్పుడు ముందు వెనక ఆలోచించుకుని పద్ధతిగా మాట్లాడితే బాగుంటుంది.నోరు ఉంది కదా అని నోటికొచ్చినట్లు మాట్లాడితే సరైన సమయంలో దీటైన సమాధానం చెప్తామంటూ హెచ్చరిక చేశారు.



# అక్రమ గ్యాస్ వినియోగం చట్టరీత్యానేరం: డిటి నాగదేవి

**పోదూరులో డిటి ఆకస్మిక తనిఖీలు.. సిలిండర్లు స్వాధీనం.**

**పోదూరు ( ప్రజా జ్యోతి), మే 5,న్యూస్ :** దుకాణాల్లో అక్రమంగా గ్యాస్ వినియోగం చట్టరీత్యా నేరమని పోదూరు సివిల్ సప్లై డ్యూటీ నాగదేవి హెచ్చరించారు. మండల కేంద్రమైన పోదూరులో మంగళవారం సివిల్ సప్లై డిటి నాగదేవి, వీఆర్వోలు చలం, వర్మలతో కలిసి పకోడీ విక్రయ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోడిమాంసం పకోడి దుకాణాలలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో గృహ వినియోగ ( డొమెస్టిక్) సిలిండర్లను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. దుకాణదారులు వినియోగిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిటి నాగదేవి మాట్లాడుతూ వ్యాపార అవసరాలకు గృహ సిలిండర్లను ఉపయోగించడం చట్ట విరుద్ధమని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీతో అందిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు గృహ వినియోగానికే పరిమితమన్నారు. గృహ వినియోగదారులకు ఆశ చూపి డొమెస్టిక్ సిలిండర్లను సేకరించి వ్యాపార కార్యకలాపాలకు వినియోగించడం అక్రమమని హెచ్చరించారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరా భారంగా మారిందన్నారు. ఈ క్రమంలో గ్యాస్ సరఫరాదారులను కళ్ళు కప్పి ఇలాంటి సమయంలో అక్రమ వినియోగం అసలు సహించమని హెచ్చరించారు. సరఫరా ఎలా జరుగుతోందన్న దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం అని తెలిపారు. అంతేకాకుండా, గృహ సిలిండర్లు వ్యాపార దుకాణాలకు ఎలా చేరుతున్నాయన్న అంశంపై లోతైన దర్యాప్తు చేపట్టామని, అవసరమైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం గ్యాస్ కొరతతో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో కొందరు వ్యాపారులు అక్రమ మార్గాల్లో డొమెస్టిక్ సిలిండర్లను సేకరించి వినియోగించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు.ఐతే ఈ తనిఖీలు ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా అక్రమాలకు చెక్ పెట్టే దిశగా కీలకంగా మారాయి. చట్టపరమైన హెచ్చరిక:డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆర్డర్ 2000 ప్రకారం శిక్షార్హమైన నేరం.అటువంటి అక్రమ వినియోగం కొనసాగితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం కచ్చితంగా జరుగుతుంది.



# అస్తమాను నిర్లక్ష్యం చేయొద్దు

**కరీంనగర్ :** అస్తమాను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురికావద్దని మెడికవర్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీంద్రచారి అన్నారు. వరల్డ్ అస్తమా డే సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి మాట్లాడుతూ... దగ్గు, ఆయాసం, అలర్జీ మాత్రమే ఆస్తమా లక్షణాలన్నారు. అస్తమా అంటువ్యాధి కాదని, దుమ్ము, చల్లగాలి ద్వారా మాత్రమే ఊపిరితిత్తులు రియాక్షన్ అవుతాయని వెల్లడించారు. అస్తమా వచ్చిన వారు జీవితాంతం మందులు వాడాల్సిన పనిలేదని, అస్తమాను త్వరగా గుర్తిస్తే నయం చేయడం సులువు అవుతుందని తెలిపారు. అస్తమాకు ఇన్‌హేలర్తో ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా మంచి ఫలితాలు ఉంటాయని, ఇన్‌హేలర్‌పై ఉండే అపోహలు నమ్మవద్దని చెప్పారు. అస్తమాను తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్ల కంటే ఇన్‌హేలర్‌ను వాడడం మంచిదన్నారు. అస్తమా మందులు జీవితాంతం వాడాల్సిన పనిలేదని, ఆ వ్యాధిపై భయం వీడాల్సిన అవసరం ఉందన్నారు. దుమ్ము చల్లగాలికి దూరంగా ఉండడం... పడని వస్తువులు తినకుండా ఉండడంతో ఆస్తమాను దరిచేరకుండా చేయవచ్చని పేర్కొన్నారు. వ్యాక్సినేషన్తో ఆస్తమాను పూర్తిగా దూరం చేయవచ్చని అన్నారు. అస్తమా దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమస్య వచ్చాక ఇబ్బంది పడేకంటే రాకుండా కాపాడుకోవడం ఉత్తమమని వెల్లడించారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**కొత్తపల్లి:** ఆశా లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో కొత్తపల్లి, గోకవరం పీహెచ్సీల ముందు నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరి లలితమ్మ జయమ్మ మాట్లాడుతూ ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కాళీ పోస్టులు భర్తీ చేయాలని పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలన్నారు. మాత శిశు సంరక్షణ పేరుతో నియమింపబడిన ఆశ వర్కర్స్ తో ప్రభుత్వము ఎల్లవెల్లాల పనులు చేయిస్తున్నది గర్భవతులు బాలింతలు పసిపిల్లల ఆరోగ్య సంరక్షణకు మోటివేట్ చేస్తే చాలు అనే పేరుతో నియమించి అన్ని రకాలైన పనులు ఊపిరి సలపకుండా చేస్తున్నారు. సర్వేల పేరుతో పని భారాన్ని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని సిబ్బంది చేయాల్సిన పనులు సైతం బలవంతంగా బెదిరించి చేస్తున్నారు. పండగలు తుఫానులు వరదలు, పరీక్షలు ఎన్నికల సందర్భంగా కూడా టీఏడీఏలు చెల్లించకుండా పనిచేయిస్తున్నారు. 20 ఏళ్లుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించడం లేదు కార్మికులుగా గుర్తించడం లేదు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరపడం లేదు అనారోగ్యం పాలైన కుటుంబంలో ఎవరికైనా సుస్థి చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశ వర్కర్ల సంఖ్యను పెంచకుండా 2000 నుండి 5వేల జనాభా వరకు చాకిరి చేస్తున్నారు. సెలవు కావాలంటే అధికారుల దయ దక్షిణాల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు నిరంతరం సేవలందించే ఆశాల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ 10 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, ఆశల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రవీణ సుజాత శాంతకుమారి సుబ్బమ్మ శేషమ్మ సరోజ జయమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ క్షమాపణ చెప్పాలి టీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన నాయకులు మంగళవారం మీడియాతో మాట్లాడారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కేటీఆర్రు వరంగల్ వచ్చే ముందు పొలిమేర దగ్గర ఆగి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. పదేళ్ళ అధికారం ఇస్తే వరంగల్ రైతాంగానికి ఏమీ చేశారో ముందు సమాధానం చెప్పాలి. మీ పదేళ్ల పాలనలో దేవాదుల కూడా పూర్తి చేయలేదు. వరంగల్ కు డెడికేటేడ్ గా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను కూడా తేలేదని అన్నారు. ఇరిగేషన్ కోసం లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసిన మీరు వరంగల్ కు ఏమీ ఇచ్చారు. నర్సంపేట్, మనుకోట వద్ద మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ పెడతామన్నారు. అది ఎక్కడ పెట్టారో చూపించాలి. సూటు, బూటు వేసుకొనే మాజీ ఐటీ మినిస్టర్ కేటీఆర్ కు అగ్రికల్చర్ గురించి ఏమీ తెలుసు. వరంగల్ కు మీరు రావటం అంటే... కేసీఆర్ రాడని సంకేతాలు ఇస్తున్నారా? కాకతీయ కాలంలోనే రామప్ప, పాకాల లాంటి చెరువులతో ఈ ప్రాంతం ఇరిగేషన్ లో అభివృద్ధి చెందింది. కానీ బీఆర్ఎస్ పదేళ్లలో కొన్ని చెరువుల పూడికలు తప్ప ఏం చేయలేదు? వరంగల్, కాజీపేట, హన్మకొండ నగరాల్లో మూడు రోజులకొకసారి కూడా నీళ్లు రాని పరిస్థితి తెచ్చారని అన్నారు. వరంగల్ ను స్మార్ట్ సిటీ చేస్తామని ఆ దిశగా ఎలాంటి పనులు చేపట్టలేదు. హన్మకొండ బస్టాండ్ ను పూర్తిగా బొందలగడ్డగా మార్చేశారు. మీ పిట్టల దొర మాటలతో మా వరంగల్ బిడ్డలను మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు కాకతీయ యూనివర్సిటీలో ఉద్యమకారులను పట్టించుకోని వ్యక్తి కేటీఆర్. ఇప్పుడు రైతు సభ అంటూ మళ్లీ వరంగల్ కు వస్తున్నావా? కాకతీయ యూనివర్సిటీకి కనీసం రూపాయి కూడా ఇవ్వని మీరు వరంగల్ ఎందుకు వస్తున్నారు? అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండరని చెప్పి ఆ హామీ ఎందుకు పట్టించుకోలేదు. కాకతీయ యూనివర్సిటీకి నిధులు కేటాయిస్తే విద్యావంతులు పుట్టుకొస్తారని వర్సిటీని ఆగం చేశారు. కాకతీయలో కనీసం ఒక్క హాస్టల్ భవనాన్ని కూడా మీ హయాంలో కట్టించలేదు. ఎల్కతుర్తిలో ఐఐటీ కట్టిస్తానని అన్నావ్. ఎక్కడ కట్టించావో చెప్పాలి? వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏమైంది? బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కాకతీయ వర్సిటీ భూములను ఆక్రమించుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోంది. ఉద్యమానికి ఊపిరి పోసిన వరంగల్ ను ఆగం చేసిందే బీఆర్ఎస్. మళ్లీ ఏ మొఖం పెట్టుకోని వస్తున్నారో కేటీఆర్ సమాధానం చెప్పాలని నిలదీసారు.

## ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాలి

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**హైద్రాబాద్ :** యావత్ ప్రపంచం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రగతి పథంపై పరుగులు పెట్టిస్తోన్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలు మోదీకి ఘనస్వాగతం పలకాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరరు. బెంగాల్ లో 100 సీట్లలో ఓట్ చోరీ జరిగిందని మమత అంటున్నారు. దీనికి రాహుల్ గాంధీ కూడా మద్దతు తెలిపాడు. ఓటు చోరి చేసేటోళ్లే చోరీ గురించి మాట్లాడుతున్నారు. వీళ్ళందరికీ చోరీ అలవాటే. అప్పడు గెలిచారు, ఇప్పుడు వారి చోరీ నడవట్లేదు. ఎన్నికల్లో ఓడిపోతే ప్రజల తీర్పుని అంగీకరించాలి, ప్రజలను అవమానపరిచే మాటలు మాట్లాడడం మంచిది కాదు.ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు సర్వశక్తివంతమైనది, సర్వోత్తమైనది. దానిని అవమాన పరుస్తుంటే కాంగ్రెస్ మద్దతు తెలపడమా?మూడు సార్లు మమతా గెలిచినప్పుడు మేం ఏమైనా అన్నామా? ప్రజా తీర్పును గౌరవించాం. కానీ వాళు ఓడిపోతే ఈవీఎంలు, ఈసీఐ, దేశాన్ని నిందిస్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పుని గౌరవించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

## క్రీడా సంఘాలకు సహకరిస్తాం మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి

**హైద్రాబాద్ :** రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కొరకు క్రీడా సంఘాలు నిర్వహించే అన్ని కార్యక్రమాల విజయవంతనికి సంపూర్ణంగా సహకరిస్తామని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ శివసేనారెడ్డిలు తెలిపారు. ఎల్ బి స్టేడియంలో 09 ఉ 10 మే 2026 నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్‌అధికారిక బ్రోచర్‌ను క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కె. శివసేన రెడ్డి ఆవిష్కరించారు. ఈ చాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కిక్‌బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. మహిపాల్ , ఆర్‌ఆర్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం. నర్సింగ్ రావు, హైదరాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం. ప్రవీణ్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సంతోష్ పాల్గొని, తెలంగాణలో కిక్‌బాక్సింగ్ అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహం మరియు సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం

**హన్మకొండ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, రైతు వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ, ధనసరి సీతక్క ప్రారంభించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. ఎన్నికల వాగ్ధానంగా నాడు ఏఐసిసి అగ్ర నాయకులు, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ సభ నుండి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ రైతు పక్షపాతి ప్రభుత్వంగా పరిపాలనం దిస్తున్నాం. రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్, ఎకరాకు రూ.12,000 రైతు భరోసా దశాబ్దాల భూ సమస్యల పరిష్కారానికి "భూభారతి" వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతు వారోత్సవాల్లో బాగంగా మే 5, 6, 7 తేదీలలో నిర్వహిస్తున్న ఈ రైతు మేళాలో రైతులకు అవసరమైన యాంత్రిక పరికరాలను సబ్సీడీపై అందిస్తున్నాం. రైతు సోదరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తున్నాను. రైతు మేళా వేదికగా భూసార పరీక్షలు నిర్వహించిన అధికారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. మద్ధతు ధర అడిగినందుకు ఖమ్మంలో రైతన్నలకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. ఇప్పుడు రైతన్నల మీద కపట ప్రేమ వలకబోస్తున్నారు. గత ప్రభుత్వం 10 ఏండ్లు పాలించి రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల అందించలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై కమిషన్ విచారణ జరిపి అవినీతి జరిగిందని, ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థ అఃఎకి అప్పగించి 9 నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బీజేపి?బీఆర్ఎస్ మధ్య లాలూచి రాజకీయాలకు అద్దం పడుతున్నాయని అన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపి ఎంపీలు చిత్తశుద్ధి ఉంటే, రాజకీయ ప్రయోజనాల కోసం ఆలస్యం చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై అఃఎ ద్వారా సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. అప్పుడు మాత్రమే మీ నిజాయితి ప్రజలకు స్పష్టమవుతుందని అన్నారు. .

## వెస్సో స్థాపన దినోత్సవ సందర్భంగా 'అన్నదానం'

**హైద్రాబాద్ :** వెస్సో సంస్థ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని వెస్సో టీమ్ ముషీరాబాద్ గాంధీ హాస్పిటల్ లో మంగళవారం జిహెచ్ఎంసి కాంప్లెక్స్ ఆవరణలో జనహిత సేవ ట్రస్ట్ వారి సహకారంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. 140 మంది మధ్యాహ్న భోజనం చేసిన ఈ సేవా కార్యక్రమానికి ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షుడు బంగారు తాతారావు తో పాటు, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ నుండి పెంట శ్రీనివాస ఆచార్య మరియు విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ నుండి వింజరపు గోవిందరావు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బంగారు తాతారావు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరములుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా ఆరువేల మందికి పైగా లబ్ధి పొందారని, ఇప్పటివరకు మొత్తం ఒక కోటి ఐదు లక్షలు వైద్యం, విద్య, పేద వధువు వివాహం, మహిళా సాధికారత, అంత్యక్రియలు వంటి వివిధ పథకాలకు చెందిన లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. నూటికి నూరు శాతం 'పారదర్శకత' తో పని చేయడం వలననే వెస్సో ట్రస్ట్ కు దాతల నుండి మంచి ఆదరణ లభించిందని, తాము సేవలకే ప్రాధాన్యత ఇస్తామని, ఇతరత్రా హంగు, ఆర్భాటాలకు తమ వద్ద తావు లేదని తెలిపారు. గత సంవత్సరం నిర్వహణ ఖర్చులు కేవలం 1.73 శాతమని, ప్రతి సేవా కార్యక్రమానికి గౌరవ దాతల నుండి వచ్చిన విరాళాల మొత్తాన్ని వచ్చినది వచ్చినట్లుగా లబ్ధిదారులకు వెనువెంటనే అందజేస్తామని, లెక్కలు పత్రాలకు సంవత్సరం ఆఖరి వరకు ఆగవలసిన అవసరం కూడా లేదని తెలిపారు.

# 'తండ్రి లాంటి వ్యక్తిని కోల్పోయా' మోహన్ బాబు ఎమోషనల్




టాలీవుడ్ నటుడు, హీరో మోహన్ బాబు ప్రస్తుతం నాని హీరోగా వస్తోన్న ది ప్యారడైజ్ మూవీలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో విలన్ పాత్రలో అభిమానులను మెప్పించనున్నారు. ఇటీవలే మోహన్ బాబు క్యారెక్టర్ సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో మోహన్ బాబు లుక్ అదిరిపోయింది. దాదాపు 32 ఏళ్ల తర్వాత విలన్ పాత్రలో కనిపించనుండడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఆగస్టు 21 ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా సంగతి పక్కనపెడితే మోహన్ బాబు డైరెక్టర్స్ డే 2026 ఈవెంట్‌కు హాజరయ్యారు. దివంగత దర్శకుడు దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు ఆసక్తికర కామెంట్స్ చేశారు. దాసరి నారాయణరావును తలచుకుని ఎమోషనలయ్యారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన బర్త్ డేను మనం సెలబ్రేట్ చేసుకున్నప్పటికీ.. చాలా బాధకరమైన రోజేనని అన్నారు. తండ్రి లాంటి వ్యక్తిని నేను కోల్పోయాననే బాధ నాకు జీవితమంతా ఉంటుందని తెలిపారు. ఎక్కడో ఉన్న నన్ను ఇండస్ట్రీకి తీసుకువచ్చి మోహన్‌బాబుగా ఈ స్థాయికి తీసుకొచ్చారని భావోద్వేగానికి గురయ్యారు. ఈ జనరేషన్ వాళ్లకు చాలామందికి డైరెక్టర్ అనే పదానికి అర్థం తెలియదు.. దర్శకుడు అనే పదానికి సరైన అర్థం చెప్పిన ఏకైక వ్యక్తి దాసరి నారాయణరావుగారే అన్నారు.

# క్రిస్టోఫర్ నోలన్ 'ద ఒడిస్సీ' తెలుగు ట్రైలర్



క్రిస్టోఫర్ నోలన్ పేరు చెబితే మూవీ లవర్స్ ఎగ్జైట్ అయిపోతారు. ఎందుకంటే ఈ దర్శకుడు తీసే సినిమాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒక పట్టానా అర్థం కావనే కామెంట్స్ వినిపిస్తాయి గానీ సూపర్ హిట్ అవడంతో పాటు వేల కోట్ల కలెక్షన్స్ గ్యారంటీ. ఈయన చేసిన లేటెస్ట్ మూవీ 'ద ఒడిస్సీ'. జూలై 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలుగు ట్రైలర్ కొత్తది రిలీజ్ చేశారు. ఇది విజువల్ వండర్‌లా ఉంటూ మూవీపై హైప్ పెంచుతోంది. ఒడియన్ అనే రాజు జీవితం ఆధారంగా ఈ సినిమా తీశారు. ఇందులో ఒడియన్ పాత్రలో మ్యాట్ డామన్, పెనెలోపీగా అన్నా హాత్వే, టెలిమాకస్‌గా టామ్ హోలండ్ కనిపించనున్నారు. రాబర్ట్ ప్యాటిన్‌సన్, ఛార్లెజ్ థెరోన్ కూడా కీలక పాత్రలు చేశారు. ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లోనూ ఈ మూవీని డబ్బింగ్ చేసి రిలీజ్ చేయబోతున్నారు. పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో మొత్తం షూటింగ్ పూర్తి చేయడం విశేషం. ట్రైలర్ బట్టి చూస్తే ఒడియన్ అనే రాజు, ఓ యుద్ధంలో పాల్గొనేందుకు తన రాజ్యాన్ని, భార్య కొడుకుని వదిలి మరో చోటకు వెళ్తాడు. యుద్ధం గెలిచి తిరిగొస్తుంటే సముద్రంలో ఇతడి సైన్యం ప్రయాణిస్తున్న ఓడ ప్రమాదానికి గురవుతుంది. కానీ ఒడియన్ రాజు ప్రాణాలు దక్కించుకుంటాడు. తర్వాత ఏమైంది? భార్య-కొడుకుని కలిశాడా అనేది మిగతా స్టోరీ. ప్రాచీన కవి హోమర్ రాసిన 'ద ఒడిస్సీ' పుస్తకం ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారు.



# 'జన నాయగన్'కి శాపమే వరమైంది.. కనక వర్షం గ్యారెంటీ!

ఏది జరిగినా  మన మంచికే అనుకునే మనసు ఉంటే...ప్రతి కష్టం ఒక పాఠం అవుతుంది... ప్రతి ఓటమి ఒక అవకాశంగా మారుతుంది. ఇప్పుడు దళపతి విజయ్ విషయంలో ఇదే జరిగింది. ఎన్నికల ముందు ఆయనకు వరుస ఇబ్బందులు ఎదురయ్యాయి. భార్య సంగీతతో విడాకులు వివాదం.. మరోవైపు ప్రచారంలో తొక్కిసలాటలు, ఇంకోవైపు తన చివరి చిత్రం విడుదల వాయిదా పడడం.. ఇవన్నీ తట్టుకొని అలుపెరగకుండా ప్రచారం చేసి.. చివరకు రాజకీయ ప్రభంజనం సృష్టించాడు. తమిళనాడు రాష్ట్రానికి ఆయన సీఎం అయ్యే అవకాశముంది. ఒకవేళ అదే జరిగితే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న ఏకైక సినిమా 'జన నాయగన్' కాబట్టి.. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురవడం కూడా ఖాయమే.

**ఆలస్యమే అమృతం..**

ఆలస్యం అయితే అమృతం కూడా విషం అవుతుందంటారు. నిజమే కానీ 'జన నాయగన్' విషయంలో మాత్రం ఆలస్యమే అమృతం అయ్యేలా ఉంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కావాల్సింది. కానీ పలు కారణాలతో వాయిదా పడింది. ఎన్నికల ముందు రిలీజ్ అయితే.. కొంతవరకు పొలిటికల్ కెరీర్‌కి కూడా ప్లస్ అవుతుందని విజయ్ భావించాడు. కానీ అది జరగలేదు. వాయిదా పడడమే కాదు.. అందులోని కొన్ని సన్నివేశాలు కూడా లీకయ్యాయి.  ఓటీటీ బిజినెస్ కూడా చేజారిపోయింది. ఇక జన నాయగన్ రిలీజ్ అవుతుందో లేదో అని చాలా మంది అనుకున్నారు. కానీ నిన్నటి ఫలితాలు అందరి అంచనాలను తలకిందులు చేసింది. 108 స్థానాల్లో టీవీకే పార్టీ గెలిచి.. ప్రభుత్వ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. విజయ్ సీఎం అయిన తర్వాత జననాయగన్ విడుదల అవ్వడం ఖాయం. అప్పుడు ఈ సినిమాకు వచ్చే హైప్, క్రేజ్ వేరే లెవెల్ ఉంటుంది.

# ఎట్టకేలకు శుభవార్త చెప్పిన పటాస్ ప్రవీణ్



తెలుగులో రియాలిటీ షోలతో చాలాజంటలు పాపులారిటీ సంపాదించాయి. అలాంటి వాటిలో ప్రవీణ్-ఫైమా జోడీ ఒకటి. కలిసి స్కిట్స్ చేశారు. యూట్యూబ్ వ్లాగ్స్ కూడా చేశారు. ఒకరిపై ఒకరు ప్రేమ చూపించారు. దీంతో వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారు. త్వరలో పెళ్లి చేసుకుంటారేమో అని అంతా అనుకున్నారు. కానీ ఫైమా తన జీవితంలో ప్రవీణ్ అనే మరో వ్యక్తి ఉన్నాడని అతడే తన ప్రియుడి అని సోషల్ మీడియాలో వెల్లడించింది. ఫైమాతో కలిసి నటించిన ప్రవీణ్ విషయానికొస్తే ఇప్పుడు మరో నటితో నిశ్చితార్థం చేసుకుని షాకిచ్చాడు. పలు ఆల్బమ్ సాంగ్స్‌లో చేసిన వంశిత అనే అమ్మాయితో పటాస్ ప్రవీణ్ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలని తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేశాడు. దీంతో తోటి కమెడియన్స్ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలో పెళ్లి వార్త కూడా చెప్పే అవకాశముంది. ప్రవీణ్ పెళ్లి చేసుకోబోతున్న వంశిత.. బంధువుల అమ్మాయి అని అంటున్నారు. పటాస్ ప్రవీణ్ విషయానికొస్తే చిన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో తండ్రి కూడా చనిపోయాడు. ఇతడికి ఓ అన్న ఉన్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోబోతున్నాడు.

# 'టాక్సిక్'లో బోల్డ్ సీన్స్ వివాదం కియారా అద్వానీ క్లారిటీతో పుకార్లకు చెక్



కన్నడ స్టార్ యష్ హీరోగా తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'టాక్సిక్' చుట్టూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ పాత్రకు సంబంధించిన బోల్డ్ సన్నివేశాలపై వచ్చిన వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాలో తనపై చిత్రీకరించిన కొన్ని హాట్ సీన్స్‌ను తొలగించమని లేదా మార్చాలని కియారా మేకర్స్‌ను కోరిందన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. టీజర్‌లో కనిపించిన గ్లామరస్ విజువల్స్ కారణంగా ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. దీంతో సినిమాలో ఘాటైన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయన్న అంచనాలు ప్రేక్షకుల్లో పెరిగాయి. అయితే ఈ మొత్తం ప్రచారంపై కియారా అద్వానీ స్వయంగా స్పందిస్తూ స్పష్టమైన క్లారిటీ ఇచ్చింది. తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించిన ఆమె.. "నేను ఎలాంటి సన్నివేశాల విషయంలోనూ మార్పులు కోరలేదు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమైన పుకార్లే" అని పేర్కొంది. దీంతో ఈ వివాదానికి పూర్తిగా తెరపడినట్లైంది.  ఈ చిత్రం టీజర్ విడుదలైనప్పటి నుంచి కియారా పాత్ర చుట్టూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆమె లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు, సినిమా కథపై కూడా ఆసక్తిని పెంచింది. అయితే అధికారిక సమాచారం లేకుండానే పుట్టుకొచ్చిన ఊహాగానాలు ఒక్కసారిగా వైరల్ కావడం ఈ ఘటన ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రతిభావంతురాలైన దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. యష్ -- కియారా కాంబినేషన్ కూడా సినిమాపై మరింత హైప్‌ను తీసుకొచ్చింది. మొదట ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ప్రస్తుతం కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. అభిమానులు ఈ అప్డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో ధృవీకరించని వార్తలు ఎంత వేగంగా వ్యాప్తి చెందుతాయో 'టాక్సిక్' వివాదం మరోసారి నిరూపించింది. అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వార్తలను నమ్మడంలో జాగ్రత్త అవసరమని ఈ సంఘటన సూచిస్తోంది .

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,